# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 262 | బుధవారం 17-09 -2025 | పేజీలు : 12 | వెల-3


# స్వచ్ఛాంధ్ర ఓ ఉద్యమం

జనవరి నుంచి వేస్ట్ అనేదే కన్పించకూడదుఅర్బన్ సౌకర్యాలతో ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి

కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మల కలపకు చెట్లు పెంచాలి

రాష్ట్రంలో 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులు

రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2లో

**అమరావతి చీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 16:** రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రెండో రోజు కలెక్టర్ల సమావేశం జరిగింది. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."జనవరి నుంచి వేస్ట్ అనేది ఎక్కడా కనిపించకూడదు. 83 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేసాం. చెత్తపై పన్ను కూడా రద్దు చేశాం. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల కోసం కార్పొరేషన్ ద్వారా నిధులిస్తున్నాం. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో అయినా పైలట్ ప్రాజెక్టుగా కార్యక్రమాలు చేపడితే అది రాష్ట్రమంతా వర్తింప చేయండి. ఉమ్మడి రాష్ట్రంలోనే సింగపూర్ విధానాలను పరిశీలించి ఉమ్మడి రాష్ట్రంలో స్వచ్ఛతే కార్యక్రమాలు చేపట్టాం. ఆ తర్వాత క్లీన్ అండ్ గ్రీన్ పచ్చదనం పరిశుభ్రం పేరిట కార్యక్రమాలు నిర్వహించాం. స్వచ్ఛతే అంటే పరిశుభ్రత పాటించేలా చూడడమే కాదు... ప్రజల ఆలోచనా విధానం కూడా మారేలా చూడాలి. ఇంట్లో చెత్తను రోడ్డు బయట వేయటం కొందరికి అలవాటు. డ్రెయిన్స్ లో చెత్తవేయటం వల్ల అవి అడ్డుపడి నీటి ప్రవాహానికి ఇబ్బంది. ఇలాంటి అలవాట్లకు ప్రజలు దూరం జరిగేలా చూడాలి. ఎలాంటి కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యం ఉంటే సక్సెస్ అవుతుంది. అందర్నీ గేదర్ చేసి కార్యక్రమాలు నిర్వహిస్తే ఆయా కార్యక్రమాలు సక్సెస్ కావడంతో పాటు... ఒత్తిడి కూడా తగ్గుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే గతంలో హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు చేపట్టాం. ప్రజలు ఆ కార్యక్రమాల్లో పాల్గొని తమ టాలెంట్ ను ప్రదర్శించేవారు. ఇక ఒత్తిడి తగ్గించుకునేందుకు లాఫింగ్ సొసైటీల నుంచి షౌటింగ్ సొసైటీలు ఏర్పాటు చేసేంత వరకు వెళ్లారు. జాతరలు వంటివి చేపట్టేది ప్రజల గ్యాదరింగ్ కోసమే. ఆ తరహాలోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతోహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకూ చేపట్టాలి." అని సీఎం చెప్పారు.

# రైతుకు రూ.3, బయట రూ.32.. ఇదేం పాలన?

2లో

**చంద్రబాబు సర్కార్‌పై జగన్ ఫైర్**



కర్నూలులో కిలో ఉల్లి రూ.3, టమాటా రూ.1.5కు పడిపోయిందని జగన్ ఆవేదన

ప్రభుత్వ కొనుగోలు హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపణ

ప్రభుత్వం వెంటనే పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్

# నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో

లండన్‌లో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఇన్వెస్టర్స్ రోడ్ షో

విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు గ్లోబల్ లీడర్లకు ఆహ్వానం

ఏపీలో పెట్టుబడి అనుకూల విధానాలను వివరించనున్న మంత్రి

గత 15 నెలల్లో వచ్చిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రస్తావన

హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థలతో ప్రత్యేక భేటీలు

రోడ్ షోకు హాజరుకానున్న 150 మందికి పైగా గ్లోబల్ కంపెనీల సీఈఓలు

2లో



ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు లండన్‌లో పారిశ్రామికవేత్తలతో ఉన్నతస్థాయి రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న "పార్టనర్‌షిప్ సమ్మిట్-2025"కుప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలను,పెట్టుబడిదారులను ఆహ్వానించడమే ఈ కార్యక్రమం యొక్క



# అమరావతిలోతెలుగు అధ్యయన కేంద్రం

తెలుగు వైభవం పేరుతో ఎన్టీఆర్ విగ్రహం.. ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం కృషి చేస్తాం

సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆర్

'సజీవ చరిత్ర' పుస్తకావిష్కరణ సభలో సీఎం చంద్రబాబు

2లో

# మద్దతు ధరలపై చర్చకు సిద్ధమా



2లో

'మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే అర్హత మాజీ సీఎం జగన్‌కు లేదు. పంట ఉత్పత్తుల ధరలు తగ్గినప్పుడు రైతులను జగన్ ఏం ఆదుకున్నాడో బహిరంగ చర్చకు రావాలి' అని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ చేశారు. ఉల్లి, టమాటా రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ మేరకు మంగళవారం మంత్రి ఒక ప్రకటన జారీ చేశారు. 'ధరలు తగ్గినప్పుడు మద్దతు ధర కల్పించి రైతులకు న్యాయం చేస్తున్నాం. అవసరమైతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. వినియోగదారులకు సరసమైన ధరకు ఉత్పత్తులు అందేలా రాయితీ ఇస్తున్నాం. ఈ ఏడాది డిమాండ్‌కు మించి ఉత్పత్తి వచ్చి..



2లో

# ఫేక్‌కు కేరాఫ్ వైసీపీ

అసత్య ప్రచారంలో సోషల్ సైకోల కొత్త పుంతలు

విద్యుత్తు కోతలంటూ తప్పుడు ఐడీలతో దుష్ప్రచారం

రాష్ట్రంలో కరెంటు కోతలే లేవంటున్న ట్రాన్స్‌కో అధికారులు

ఫేక్ ప్రచారాలకు వైసీపీ కేరాఫ్‌గా మారింది. ప్రజా జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై తప్పుడు ప్రచారమే లక్ష్యంగా ఆ పార్టీ సోషల్ మీడియా సైకోలు రెచ్చిపోతున్నారు. రాజధాని ముంపు, యూరియా కొరత, పరిశ్రమలకు భూ కేటాయింపులు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక... ఇలా అంశం ఏదైనా వీరు అలవోకగా ఫేక్ ప్రచారం చేసేస్తారు. తాజాగా విద్యుత్తు కోతల పేరుతో దుష్ప్రచారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులుగా ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యుత్తు సరఫరా చేశామని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు.

# ఎంపీల ఓట్లను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు: కౌశిక్ రెడ్డి



**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి అమ్మేశారని విమర్శ**

**15 ఓట్ల తేడా.. అందులో 8 తెలంగాణ ఎంపీలవేనని ఆరోపణ**

**మోదీ, చంద్రబాబుల మెప్పు కోసమే రేవంత్ ఈ పని చేశారని ధ్వజం**

2లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లను ఆయన బీజేపీకి అమ్ముకున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా

# అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలన




వృద్ధిరేటే ప్రభుత్వ లక్ష్యం

2లో

3 నెలల్లో గొప్ప మార్పు కనిపించాలి

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది: కేటీఆర్

2లో



నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆగ్రహం

## మద్దతు ధరలపై చర్చకు సిద్ధమా

ఉల్లి ధర పతనమైతే క్వింటా రూ.1,200కు కొనుగోలు చేసి, రైతుబజార్లలో కిలో రూ.15కు అమ్ముతున్నాం. మద్దతు ధర కన్నా తక్కువ పలికితే.. వ్యత్యాస ధరను రైతులకే చెల్లిస్తున్నాం. ఈ ఏడాది ఇప్పటి వరకు 9వేల క్వింటాళ్ల ఉల్లిని రైతుబజార్లకు పంపాం. ధర వ్యత్యాసం కింద 51,268 క్వింటాళ్లు సేకరించాం. బిగ్ బాస్కెట్ వంటి సంస్థల్లో కిలో రూ.34 ఉంటే.. రైతులకు ధర ఎందుకు లేదంటున్న జగన్.. తన హయాంలో ఉల్లి రైతులకు చేసిన మేలు ఏంటో చెప్పగలడా?' అని మంత్రి ప్రశ్నించారు.

## ఫేక్‌కు కేరాఫ్ వైసీపీ

కానీ వైసీపీ సోషల్ సైకోలు మాత్రం సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఐడీలు స ృష్టించి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు కోతలు అమలవుతున్నాయని, దానివల్ల జనం జీవితాలు తల్లకిందులు అయిపోతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. 'మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన ఇంటర్వ్యూ కరెంటు లేదని రెండుసార్లు రీషెడ్యూల్ చేశారు. తీరా కరెంటు వచ్చిందని ఇంటర్వ్యూ అటెండ్ అయితే మధ్యలో మళ్లీ పోయింది. అసలు రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్య మీకు అర్థమవుతుందా' అని మంత్రి లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ ఎరెన్ చౌదరి పేరుతో ఉన్న ఒక ఖాతా నుంచి పోస్టు చేశారు. ఆన్‌లైన్ ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు ల్యాప్‌టా ప్‌ను పూర్తిగా చార్జింగ్ పెట్టుకోవడంతో పాటు ఇంటర్నెట్ డాంగిల్ వంటివి ఏర్పాటు చేసుకుంటారు. అయితే కరెంటు పోవడం వల్లే రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతుందన్న స్థాయిలో పోస్టు పెట్టిన సదరు నిరుద్యోగి రాష్ట్రంలో అసలు కరెంటు కోతలే లేవన్న విషయాన్ని విస్మరించి మరీ రెచ్చిపోవడం విశేషం. మరోవైపు విజయవాడలో గంటల కొద్దీ కరెంటు పోవడం వల్ల డెలివరీలో జాప్యం జరిగిందని, తమ బేబీకి ఏమన్నా అయితే తాను చనిపోవాల్సిందేనంటూ పెట్టిన పోస్టు ఫేక్ ప్రచారానికి పరాకాష'గా నిలిచింది. వాస్తవానికి ప్రభుత్వాస్పత్రులతో పాటు ప్రైవేటు ఆస్పత్రుల్లో అన్నిచోట్లా జనరేటర్లు ఉంటున్నాయి. అత్యవసర సమయాల్లో కోతలు ఉన్నా ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనికి భిన్నంగా బెజవాడలో ఉదయం పోయిన కరెంటు సాయంత్రం వరకు రాలేదని, దానివల్ల డెలివరీ నిలిచిపోయిందని పోస్టు పెట్టడం వైసీపీ సైకోలకే చెల్లింది.

**బురద చల్లడమే లక్ష్యం** చినకు పడినప్పుడల్లా రాజధాని అమరావతి ప్రాంతం ముంపుబారిన పడిందంటూ వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల సమయంలో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికల వీడియోలను తీసుకొచ్చి రిగ్గింగ్ జరిగిందంటూ వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు రచ్చచేశారు. దివ్యాంగుల పింఛన్లలో అర్హులను తొలగించేస్తున్నారని ప్రజలను రెచ్చగొట్టేందుకు సిద్ధపడ్డారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ పథకాల విషయంలోనూ వైసీపీ తప్పుడు ప్రచారాలకు తెగబడింది.

## ఎంపీల ఓట్లను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు: కౌశిక్ రెడ్డి



సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ విషయంలో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారని, కానీ వాస్తవానికి ఆయనకు 300 ఓట్లు మాత్రమే వచ్చాయని కౌశిక్ రెడ్డి గుర్తుచేశారు. గల్లంతైన ఆ 15 ఓట్లలో 8 ఓట్లు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలవేనని ఆయన ఆరోపించారు. ఈ ఎనిమిది మంది ఎంపీలు ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేసి, ఆ తర్వాత కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీలను కలిశారని తెలిపారు. తనకు ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు స్వయంగా ఈ విషయం చెప్పారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ, చంద్రబాబులతో ఉన్న సంబంధాల కారణంగానే రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలకు ద్రోహం చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. "రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ గురించి మాట్లాడుతుంటే, ఇక్కడ తెలంగాణ ముఖ్యమంత్రే ఓట్లను దొంగిలిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పారని అభ్యర్థిని నిలబెట్టి, మోదీ చెప్పారని ఓట్లను అమ్ముకున్నారు" అని ఆయన విమర్శించారు. గురుదక్షిణ పేరుతో రేవంత్ రెడ్డి.. మోదీ, చంద్రబాబులకు మేలు చేస్తున్నారని, సొంత పార్టీ బలపరిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి వెన్నుపోటు పొడిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి నాశనం చేస్తున్నారని, ఆయన కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రా లేక బీజేపీకి ముఖ్యమంత్రా అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రులకు కూడా తెలియకుండా సీబీఐ విచారణకు ఆదేశించడం బీజేపీతో కుమ్మక్కైన దానికి నిదర్శనమని ఆరోపించారు. ఇదేవిధంగా, తెలంగాణకు రావాల్సిన రాజ్యసభ సీటును కూడా పక్క రాష్ట్రానికి చెందిన వ్యక్తికి అమ్ముకున్నారని, గ్రూప్-1 పోస్టుల భర్తీలోనూ అవకతవకలు జరిగాయని ఆయన విమర్శించారు.

## స్వచ్ఛాంధ్ర ఓ ఉద్యమం



**చేతి వ ృత్తులకు చేయూతనివ్వాలి** "ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం. ఆ బొమ్మలకు అవసరమైన కలప కోసం చెట్లు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. చేతివ ృత్తులను, కుల వ ృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించండి. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచనలు. చేతివ ృత్తులు, కులవ ృత్తులు దెబ్బతినకుండా కాపాడాలి. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాద్దాం. ఇక సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా ముందుగానే పైపులైన్లు పెట్టేలా నిర్మాణం చేపట్టండి. ఏజెన్సీ ప్రాంతాలను రూ-అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయితీలుగా తీర్చిదిద్దండి. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివ ృద్ధి చేయండి. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవు. ఇలాంటి చోట్ల మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి. చాలా చోట్ల మరుగుదొడ్లు లేవు. వాటి వాడకం కూడా జరగటం లేదు. పంచాయితీల్లో పిట్స్ ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసేలా చూడాలి. అత్యవసర పనులకు నిధులు తక్షణం మంజూరు చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**గ్రీన్ కవర్ పెంచే బాధ్యతను ముందుకొచ్చే కార్పోరేట్లకు అప్పజెప్పండి** "సర్క్యులర్ ఎకానమీ పాలసీలు చేపట్టాం. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తాం. సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అనేది సక్రమంగా జరగాలి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాలు శు భ్రంగా ఉండేలా కలెక్టర్లు చూసుకోవాలి. నెట్ జీరో, వేస్ట్ టూ వెల్త్ కాన్సెప్టుతో పని చేయాలి. గ్రీన్ కవర్ పెంచడానికి క ృషి చేయండి. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలి. కార్పోరేట్ సెక్టార్ ను కూడా గ్రీన్ కవర్ పెంచటంలో ఇన్వాల్వ్ చేయాలి. 10-20 మంది కార్పోరేట్లకు కొంత ప్రాంతం ఇస్తే ఫారెస్టు ఏరియాను అభివ ృద్ధి చేస్తారు. నగర వనాలు కూడా అభివ ృద్ధి చేయాలి. కార్తీక మాసాన్ని కూడా సెలెబ్రేట్ చేసుకుందాం. ఎకోటూరిజం మనకు అతిపెద్ద వనరు. విద్యార్ధులకు ఇచ్చిన గ్రీన్ పాస్ పోర్టును ప్రమోట్ చేయండి. పట్టణాల్లో స్వఛతే కోసం తీసుకునే చిన్న చిన్న మార్పులే మంచి ప్రభావం చూపిస్తాయి." అని సీఎం చెప్పారు. ఈ సమావేశంలో డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు.



## రైతుకు రూ.3, బయట రూ.32.. ఇదేం పాలన?: చంద్రబాబు సర్కార్‌పై జగన్ ఫైర్

ఉల్లి, టమాటా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, ఇందుకు చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.పంట ధరల పతనంలో చంద్రబాబు ప్రభుత్వం కొత్త రికార్డులు స ృష్టిస్తోందని జగన్ ఎద్దేవా చేశారు. "కర్నూలులో కిలో ఉల్లి ధర కేవలం మూడు రూపాయలు, కిలో టమాటా రూపాయిన్నరకు పడిపోయింది. ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గత కొన్ని వారాలుగా రైతులు తీవ్ర ఆవేదనతో గగ్గోలు పెడుతున్నా, ప్రభుత్వం కనీసం కనికరం చూపడం లేదని దుయ్యబట్టారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోలేని ప్రభుత్వం ఉండి ఏం లాభమని ఆయన నిలదీశారు. క్వింటా ఉల్లిని రూ.1,200కు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయాయని జగన్ ఆరోపించారు. కర్నూలు మార్కెట్‌లో తూతూమంత్రంగా వేలం నిర్వహించి, కొనేవారు లేరనే అభిప్రాయాన్ని కలిగించే ప్రయత్నం చేశారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదని, కానీ అదే ఉల్లిపాయలు ఆన్‌లైన్ స్టోర్లలో కిలో రూ.29 నుంచి రూ.32 వరకు, రైతు బజార్లలో రూ.25కు అమ్ముతున్నారని ఆయన గుర్తుచేశారు. రైతులకు, రిటైల్ ధరలకు మధ్య ఇంత వ్యత్యాసం ఉండటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు. ఉల్లితో పాటు టమాటా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, కొనేవారు లేక పంటను రోడ్ల పక్కన పారబోస్తున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలని, మానవత్వం చాటుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో

ముఖ్య ఉద్దేశం. లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ సెంటర్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు ఈ రోడ్ షో ప్రారంభమవుతుంది. ఈ కీలక సమావేశంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం అధ్యక్షుడు హర్షుల్ అస్నానీ, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త్ కిశోర్ వంటి ప్రముఖులు పాల్గొంటారు. వీరితో పాటు గ్లోబల్ ఫండ్స్, తయారీ, సేవా రంగాలకు చెందిన సుమారు 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందఠరేగా మంత్రి లోకేశ్... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేసిన తీరును (స్పీడ్ ఆఫ్ డూయింగ్), పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న విధానాలను వివరించనున్నారు. గత 15 నెలల్లో రాష్ట్రానికి రూ.10,06,799 కోట్ల విలువైన 122 భారీ ప్రాజెక్టులు వచ్చాయని, పరిశ్రమల కోసం లక్ష ఎకరాలతో ఇండస్ట్రియల్ క్లస్టర్లను సిద్ధం చేశామని ఆయన తెలియజేస్తారు. ఈ పెట్టుబడులను రాబోయే ఏడాదిలో రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేయనున్నారు. రోడ్ షోలో భాగంగా మంత్రి లోకేశ్ ఏపీలోని పెట్టుబడి అవకాశాలపై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమవుతారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్నోవేషన్, ఆధునిక తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావిస్తారు. ఎరిక్సన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సైయంట్, లండన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రేడ్, టెక్నాలజీ, స్థిరమైన అభివ ృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నారు.



## అమరావతిలోతెలుగు అధ్యయన కేంద్రం

'భాష, జాతిపై అభిమానం ఉన్న వ్యక్తి ఎన్టీఆర్. ఆయన స్మారకార్థం అమరావతిలో తెలుగు అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మైసూర్‌లో ఉన్న తెలుగు అధ్యయన కేంద్రాన్ని తాత్కాలికంగా నెల్లూరులోని స్వర?భారత్ ట్రస్టులో ఏర్పాటు చేశారని, వెంకయ్యనాయుడు అనుమతిస్తే దాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తామని అన్నారు. 1984 ఆగస్టు సంక్షోభానికి అక్షరరూపం ఇస్తూ రూపొందించిన 'సజీవ చరిత్ర-1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం' పుస్తకావిష్కరణ క ృషా? జిల్లా పోరంకిలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'సరిగ్గా 41 ఏళ్ల కిందట జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటే ప్రజాబలం ఎంత గొప్పదో అర్థమవుతుంది. దేశ రాజకీయాల్లో 1983 ఓ సంచలనమైతే 1984 ఆగస్టు సంక్షోభం... ప్రజాస్వామ్యంలో వర్తమానానికి.. భవిష్యత్తుకు ఓ సందేశంగా నిలిచిపోతుంది. అధికారంలోకి వచ్చిన నెలల్లోనే 1984 ఆగస్టులో నాటి కాంగ్రెస్ చేసిన కుట్రలతో ఎన్టీఆర్ పదవి కోల్పోవాల్సి వచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 1984 వరకు 37 సంవత్సరాల్లో కాంగ్రెస్ 26 ప్రభుత్వాలను పడగొడితే ఒక్కరూ తిరిగి గద్దెనెక్కిన దాఖలాలు లేవు. ఎన్టీఆర్ ఒక్కరే ప్రజా పోరాటంతో మళ్లీ గద్దెనెక్కారు. ఆ సమయంలో ఎన్టీఆర్ వైపు ఉన్న 161 మంది ఎమ్మెల్యేలను రక్షించుకోవడం చాలాకీలకంగా మారింది. ఆనాడు కరా?టకలోని రామక ృష?హెగ్డే ప్రభుత్వం అండగా నిలిచింది. నాడు ప్రతిపక్ష పార్టీలన్నీ ఎన్టీఆర్‌కు మద్దతుగా నిలిచాయి. దీంతో 1984 సెప్టెంబరు 16న ఎన్టీఆర్ గద్దెనెక్కారు' అని వివరించారు.

**భారతరత్న వచ్చి తీరుతుంది** ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చే వరకు పోరాడుతానని, అతి త్వరలోనే భారతరత్న రావడం ఖాయమని సీఎం చంద్రబాబు చెప్పారు. "దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆర్. 'ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం' అని చెప్పిన ఏకైక రాజకీయ నాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రారంభించిన ఎన్నో సంక్షేమ పథకాలను, సంస్కరణలను నేడు దేశమంతా అమలు చేస్తోంది. నాడు ఎన్టీఆర్ మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్ పెడితే ఈరోజు మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ నాడు ఎన్టీఆర్ ఏకతాటిపైకి తీసుకువచ్చారు" అని చంద్రబాబు అన్నారు.

**ఆ ఉద్యమాన్ని పాఠ్యాంశంగా పెట్టాలి: వెంకయ్య**

సజీవ చరిత్ర పుస్తకాన్ని ఈ తరం తప్పకుండా చదవాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కోరారు. ఎన్టీఆర్ జీవిత చరిత్రను.. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని పాఠ్యాంశంగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష అధ్యయన కేంద్రాన్ని తాత్కాలికంగా నెల్లూరులో ఏర్పాటు చేశామని, దాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తే.. తనకు అభ్యంతరం లేదన్నారు. అయితే ఏపీ ప్రభుత్వం కూడా పరిపాలనను తెలుగులోనే చేయాలని కోరారు.

**ఏంచేయాలో చంద్రబాబుకు తెలుసు: త్రిపుర గవర్నర్**

'నాడు ఎన్టీఆర్ గాలిలో.. నాతోపాటు మరో ఇద్దరం బీజేపీ నుంచి గెలిచాం. 1984లో ఎన్టీఆర్‌కు జరిగిన అన్యాయాన్ని సహించలేక ఆయనకు అండగా నిలిచాం. 1984 ఆగస్టు సంక్షోభంలో చంద్రబాబు ఎంత ఓపిగ్గా ఉండేవారో చూశాను. సీఎం అయ్యాక తిరుమలలో నీటి ఎద్దడి నెలకొన్న సమయంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన ఎలా వ్యవహరించారో చూశాను' అని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలా వ్యవహరించాలో చంద్రబాబు తెలిసినవిధంగా మరొకరికి తెలియదన్నారు.

ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్ మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయ చరిత్రలో ఓ ముఖ్యఘట్టానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం గర్వంగా ఉందన్నారు. కమ్యూనిజం.. కేపిటలిజం.. సోషలిజం ఉంది కొత్తగా మీరేం చెబుతారని ఎన్టీఆర్‌ని ప్రశ్నిస్తే 'నాది హ్యూమనిజం' అని చెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నందమూరి రామక ృష? పాల్గొన్నారు. అన్న ఎన్టీఆర్ యాప్‌ను చంద్రబాబు ఆవిష్కరించగా, సజీవ చరిత్ర పుస్తకం సాఫ్ట్ కాపీని ఇంద్రసేనారెడ్డి ఆవిష్కరించారు.

## అభివ ృద్ధి, సంక్షేమం సుపరిపాలన

"రాష్ట్రంలో చాలా ఆశాజనకమైన ప్లాన్ పెట్టుకున్నాం. అభివ ృద్ధి జరగాలంటే సంపద స ృష్టించాలి. 7.5 శాతంగా ఉన్న గ్రోత్ రేటును 15 శాతానికి తీసుకెళ్లాలి. వీలైనమేరకు ఉద్యోగాలను స ృష్టించాలి. శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉండాలి. సుపరిపాలన సాధనకు ఇవే మా లక్ష్యాలు. వీటిని సీరియస్‌గా తీసుకొని పనిచేయండి" అని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. అనంత రం చంద్రబాబు కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడారు. కలెక్టర్లు తమ శక్తిసామర్థ్యాలతో వీలైనన్ని ఉద్యోగాలు స ృష్టించాలని, దీనివల్ల సమాజంలో సంత ృప్తిస్థాయి పెరుగుతుందని చెప్పారు. అదే జరిగితే శాంతిభద్రతలు కూడా అదుపులో ఉంటాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. 'వ్యాధులు, రోగాలపై ప్రజల్లో అవగాహన పెరగాలి. ఈ రంగంపై ఖర్చు కనీసం 30శాతం తగ్గితే అనేక మార్పులు వస్తాయి. ఆరోగ్యరంగంలో 'సంజీవని' గేమ్‌చేంజర్ కానుంది" అని అన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం రానున్నరోజుల్లో పెరగనుందని, పోలీసులు కూడా తమ ఆఫీసుల్లో సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంకా ఏమన్నారంటే..

**టెక్నాలజీయే గేమ్ చేంజర్** "ప్రభుత్వం, అధికారుల పనితీరుకు సంబంధించిన ప్రగతి నివేదికలను ప్రతి సోమవారం రెండున్నర గంటలపాటు పరిశీలిస్తాను. మీరు కూడా అన్ని రకాల డేటాను దగ్గరపెట్టుకొని పరిశీలన చేయండి. హార్ట్‌వర్క్ కాదు..స్మార్ట్ వర్క్ చేయండి. ఇప్పుడు టెక్నాలజీనే గేమ్ చేంజర్. దాన్ని సాధ్యమైనంత మేరకు వాడుకొని ఫలితాలు పొందండి."

**యంగ్‌టీమ్‌తో తొలిసారి పనిచేస్తున్నా**

"గతంలో డీజీపీ, సీఎస్, ఆ స్థాయి సీనియర్ అధికారులతో పనిచేశాను. కానీ ఈ సారి యంగ్ టీమ్‌తో పనిచేస్తున్నాను. ఇప్పుడు యంగ్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో మాట్లాడుతున్నా. కిందిస్థాయిలో వారిని కూడా గైడ్‌చేయగలిగితే వారు మరింత గొప్ప వనరుగా మారగలరని నమ్మకం. అందుకే వారితో మాట్లాడేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నా. ఇప్పుడున్న యంగ్ ఐఏఎసలు 2055 వరకు పనిచేస్తారు. అప్పటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లవుతుంది. జాతి నిర్మాణంలో గొప్పగా పాల్గొనాలి. ఇటీవల కలెక్టర్లు, ఎస్పీల బదిలీలతో సరైన పోస్టుకు సరైన అధికారిని ఎంపిక చేసే విధానం అమలు చేశాం. త్వరలో జరిగే బదిలీల్లో కూడా ఇదే విధానం."

**ఇది అదుతేమైన మీటింగ్** "కలెక్టర్ల సమావేశం అదుతేమైన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీలది బెస్ట్ టీమ్. అనుకున్న ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం కుదిరింది. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను సీరియస్‌గా తీసుకొని పనిచేయండి. వచ్చే మూడు నెలల్లో క్వాంటమ్‌చేంజ్ కనిపించాలి. మనం మళ్లీ కలిసేలోపల గణనీయంగా శాంతిభద్రతలు మెరుగవ్వాలి."

**నెహ్రూ ఓ ఫ్యూడల్: సీఎం**

"సింగపూర్, భారత్‌కు కొద్ది సంవత్సరాల వ్యత్యాసంలో స్వాతంత్ర్యం వచ్చింది. సింగపూర్ ట్రేడ్‌యూనియర్ నేత లీక్ లీ కాన్ పోటీదారీ ఆర్థిక విధానాలు ఆచరించారు. సింగపూర్‌ను అభివ ృద్ధి చేశారు. మనదేశంలో నెహ్రూ ఫ్యూడల్ (భూస్వామి). ఆయనకు బాగా డబ్బులున్నాయి. ఆయన సోషలిస్టు విధానాల కారణంగా 1947 నుంచి 1991 వరకు సింగపూర్‌తో మనం పోటీపడలేకపోయాం. ఆర్థిక సంస్కరణలు వచ్చాకే ముందుకు రాగలిగాం. ప్రధాని మోదీ వల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ఎకానమీ దేశాల్లో నాలుగో స్థానంలో ఉన్నాం. మూడోస్థానానికి త్వరలో వస్తాం. 2038లో రెండో పెద్ద ఎకానమీగా ఎదుగుతాం."

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది: కేటీఆర్




రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మ ృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మ ృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

# కర్నూలులో స్కూల్ గోడ కూలి విద్యార్థి మృతి

# విద్యార్థి సంఘాల ఆవేదన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని ఓల్డ్ సిటీలో విషాదం చోటు చేసుకుంది. కీర్తి హై స్కూల్ గోడ కూలిపోవడంతో యూకేజీ చదువుతున్న ఒక చిన్నారి విద్యార్థి మృతి చెందగా, మరికొందరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. "తీరని నష్టం" అని విద్యార్థి నాయకులు ఒక విద్యార్థి ప్రాణం పోవడం కుటుంబానికే కాకుండా మొత్తం సమాజానికి తీరని నష్టం అని విద్యార్థి నాయకులు విచారం వ్యక్తం చేశారు. "విద్యార్థుల ప్రాణ భద్రతను అత్యంత ప్రాధాన్యంగా ప్రభుత్వం పరిగణించాలి. ఇలాంటి విషాదాలు మళ్లీ పునరావృతం కాకూడదు" అని డిమాండ్ చేశారు.

**విద్యాశాఖ అధికారికి వినతిపత్రం** ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించాయి. ఇందులో పలు కీలక డిమాండ్లను ఉంచారు. **విద్యార్థి సంఘాల ప్రధాన డిమాండ్లు** – మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి తక్షణ ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.

– గాయపడిన వారికి ప్రభుత్వ ఖర్చుతో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించాలి. – కర్నూలులోని అన్ని ప్రైవేట్%--%ప్రభుత్వ పాఠశాలల భవనాలపై ప్రత్యేక సర్వే జరిపి భద్రతా చర్యలు తీసుకోవాలి.

– నిర్లక్ష్యానికి పాల్పడిన పాఠశాల యాజమాన్యం, సంబంధిత అధికారులపై కఠిన న్యాయపరమైన చర్యలు చేపట్టాలి.

**విద్యార్థి సంఘాల హెచ్చరిక**

"ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగుతాయి" అని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. పాల్గొన్న నాయకులు వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో ఆనంద్ బాబు (రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్), కోనేటి వెంకటేశ్వర్లు (చైర్మన్, రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ), రమణ కుమార్ (జిల్లా అధ్యక్షుడు, పి.డి.ఎస్.యు), మహేష్ (రాష్ట్ర కార్యదర్శి, ఆర్.ఎస్.ఎఫ్), షేక్ అఫ్రిది (%=జూంట% జిల్లా అధ్యక్షుడు), రఘు (%=ఖూఖీ% జిల్లా అధ్యక్షుడు), ఉదయ్ (%ఖూఖీ×% జిల్లా అధ్యక్షుడు)తో పాటు విద్యార్థి నాయకులు కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.

## పాణ్యం అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం:


### ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు. పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పాణ్యం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాణ్యం మండల తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.



## వ్యాధి నివారణ టీకాలు వేసిన సహాయ సంచాలకులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16** : వెలుగోడు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామాన్ని సందర్శించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. రైతులు గ్రామాలలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గాలికొంటూ వ్యాధి టీకాల ప్రాముఖ్యత గురించి రైతులకు ఆయన వివరించారు. కార్యక్రమంలో బండి ఆత్మకూరు పశువైద్యాధికారి అనూష వి ఏ పాపిరెడ్డి, ఆహాలు జయశ్రీ, అర్జున్, సతీష్, శివశంకర్ రెడ్డి గోపాలమిత్ర కృష?మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే ప్రతిపాదనలు

### నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ పి. విశ్వనాథ్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరాన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు కీలకమైన ప్రతిపాదనను రూపొందిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన సీతారాం నగర్, కొత్తపేట, అశోక్ నగర్‌తో పాటు పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమైన ఏడు అంశాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే ప్రక్రియ జరుగుతోందని, వీటిలో ఫ్లైఓవర్ల నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్డు, ప్రతి ఇంటికి స్వఛమైన తాగునీటి సరఫరా, భూగర్ేడ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనం కోసం పార్కుల అభివృద్ధి, యువతలో క్రీడాసూర్తి పెంపొందించేందుకు 'ఖేలో ఇండియా' మైదానాల అభివృద్ధి వంటి అంశాలు ఉన్నాయని వెల్లడించారు. అదేవిధంగా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు అనుకూలంగా 10,000 సీటింగ్ సామర్థ్యం గల బహుళోపయోగ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా ప్రతిపాదనలో ఒక ప్రధాన భాగంగా ఉందన్నారు. ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే కర్నూలు నగరం కొత్త రూపురేఖలు సంతరించుకొని స్మార్ట్ సిటీ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతుందని కమిషనర్ విశ్వనాథ్ గారు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జి ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బండి ఆత్మకూరులో ఆరోగ్య శిబిరం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16 :**

బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు సవిత భావన రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వస్తు నారి సశక్తు అభియాన్ ప్రోగ్రాం ద్వారా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో మహిళలకు కిషోర బాలికలకు స్క్రీనింగ్ మరియు పోషకాహారానికి సంబంధించి సమాచారం కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు, పిల్లలకు టీకాలు వేయడంతో పాటు రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారులు పేర్కొన్నారు.

## 18న బండి ఆత్మకూరులో ఆయుష్ ప్రోగ్రామ్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16:** ఈనెల 18న బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్యాంపస్ నందు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఆయుష్ మోడల్ ఆఫీసర్ కే వాణి బండి ఆత్మకూర్ ఆయుర్వేద వైద్యాధికారి నాగరాజు తెలిపారు. స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ ద్వారా ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం సెప్టెంబరు 18వ తేదీ నుండి అక్టోబర్ రెండు వరకు ఆయుష్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ ప్రోగ్రాం లో ఆయుష్ విభాగాలైన ఆయుర్వేద, హోమియోపతి, యోగ, యునాని, వైద్య విభాగాలకు సంబంధించిన వైద్యాధికారులు ఈ క్యాంపు ను నిర్వహిస్తారని తెలిపారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు క్యాంపును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. క్యాంపులో మహిళలకు సంబంధించిన గర్భాశయ సమస్యలు, గ్యాస్టిక్ సమస్యలు, జాయింట్ పెయిన్స్, పిల్లల ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యులు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకొని వైద్య సేవలు పొందాలని వైద్యాధికారి నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## మిద్దె తోట పెంపకదారులకు బహుమతులు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### ఔత్సాహికులు సచివాలయాల్లో వివరాలు ఇవ్వాలి

### 20న కార్పొరేషన్ కార్యాలయం, శానిటేషన్ డివిజన్లలో మొక్కల పంపిణీ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు "స్వర? ఆంధ్ర – స్వఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "హరిత ఆంధ్ర" అంశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ పి..విశ్వనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి మేడపై, అపార్టుమెంట్ల బాల్కనీలలో మొక్కలు, పండ్ల చెట్లు, కూరగాయలు పెంచడాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తమంగా తోటలు పెంచుతున్న ఔత్సాహికులకు నగరపాలక సంస్థ నుండి బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను సంబంధిత సచివాలయం పరిధిలోని శానిటేషన్ కార్యదర్శుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసిన తోటలను శానిటేషన్ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పరిశీలించి ఉత్తమమైన వారిని ఎంపిక చేస్తారని వెల్లడించారు. మొత్తం పదహారు శానిటేషన్ డివిజన్లో పరిధిలో అలాగే నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల 20న ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, అంతేకాక ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తమ పరిసరాలను హరిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వఛ్ఛంద సంస్థలు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనాలని నగరపాలక సంస్థ విజ్ఞప్తి చేస్తుందన్నారు. మొక్కల పంపిణీ నగరపాలక కార్యాలయంతో పాటు పదహారు శానిటేషన్ విభాగాల ద్వారా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రతి గృహం, ప్రతి కార్యాలయం, ప్రతి పాఠశాల, హాస్టల్స్ ఒక తోటగా మారితే, కర్నూలు నిజమైన స్వఛ్ేహరిత నగరంగా అవతరిస్తుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే రైతులు ఆర్థికంగా నష్టపోతారు,

### వ్యాధి సోకిన పశువులకు ఇండ్ల వద్దనే వైద్యం

### డిడి, డాక్టర్ డి,వి రమణయ్య



**దొర్నిపాడు సెప్టెంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** గాలికుంటు వ్యాధి పశువులకు సోకడం వల్ల రైతులుఆర్థికంగా నష్టపోతారనిఆళ్లగడ్డ పశుసంవర్ధకశాఖ డీడీ డాక్టర్ డివి రమణయ్య సూచించారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు ఇండ్ల వద్దకేవెళ్లి సిబ్బంది వైద్యం అందిస్తారని ఆయన అన్నారు,మంగళవారంజాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా దొర్నిపాడు పశువైద్య కేంద్రం నందు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈసందర్భంగా ఆయన కార్యక్రమాన్ని పరిశీలిస్తూ మాట్లాడుతూగాలికుంటు వ్యాధి సోకినప్పుడు పశువులకుతీవ్రమైన జ్వరం, నీరసం, నోటి నుంచి సొంగ కారడం, చూడిపశువులు ఈసుక పోవడం జరుగుతుందన్నారు. దీంతో పాల ఉత్పత్తి, పనిసామర్థ్యం గణనీయంగా తగ్గిపోయి రైతుకు ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. పాలు తాగే దూడలు చనిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణే లక్ష్యంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నిర?యం తీసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆడ( పై) దూడ పుట్టేందుకు సూదులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాములుగా అయితే సూది రూ.500 ఉండేదని ప్రభుత్వం రాయితీ పోను కేవలం రూ.150 వేస్తుందన్నారు. అలాగే ఈ ఇంజక్షన్ ద్వారా పుట్టిన దూడ మళ్లీతల్లి అయినప్పుడు రోజుకు 15-18 లీటర్ల వరకు పాలు ఇస్తుందన్నారు. కావునా తప్పని సరిగా పాడిరైతులు పశువులకు గాలికుంటు టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలన్నారు. వైద్యులు ఇంటి వద్దకు వచ్చి వేస్తారని సూచించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పశుసంవర్ధకశాఖ ఏడీ (ఎహెచ్) డాక్టర్ నాగరాజు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ చిన్నబాబు, వైద్యబృందం అన్వర్ బాషా, సుస్మిత, సుమన, లక్ష్మణచంద్ర, సుబ్బయ్య . పాడి రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు అవుతుంది

### తన ఎంపీ నిధుల నుంచి జిల్లాలోని ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లోని బస్టాండ్లలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తా...ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలోని ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లోని బస్టాండ్లలో తన ఎంపీ నిధుల నుంచి ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... ఆర్టీసీ రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తో కలిసి కర్నూలు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ని అయన తనిఖీ చేశారు..ఈ సందర్భంగా బస్టాండులో కల్పిస్తున్న సౌకర్యాలు, సమస్యల పై అడిగి తెలుసుకున్న ఎంపీ, ఉచిత బస్సు ప్రయాణ పథకం పై మహిళా ప్రయాణికులతో మాట్లాడారు... అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతుందన్నారు... ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు లబ్ధిపొందు తున్నారన్నారు... జిల్లాలో రోజుకు దాదాపు 35 నుంచి 40 వేల మంది దాకా స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకుంటున్నారన్న ఎంపీ, ఆర్టీసీ బస్టాండ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు...ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎం.ఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఆర్టీసీ ఆర్.ఎం శ్రీనివాసులు, డిపో 1 మరియు డిపో 2 మేనేజర్లు మరియు అధికారులు పాల్గొన్నారు...



## మంత్రి టీజి భరత్‌పై ఆరోపణలు నిజం కాదు: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని ప్రభుత్వ క్వార్టర్స్ అంశంపై మంత్రి టీజి భరత్‌పై వస్తున్న ఆరోపణలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, క్వార్టర్స్‌లో నివసిస్తున్న వారిని మంత్రి బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారంటూ కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అసత్యం. ప్రభుత్వం పేరు చెడగొట్టడం, ప్రజల్లో వ్యతిరేకత రేకెత్తించడం కోసం కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు"లి అని మండిపడ్డారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ క్వార్టర్స్‌లో చాలా మంది అనధికారికంగా నివసిస్తున్నారని, ఈ ఇండ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. సుమారు 900 ఎకరాలకు పైగా విస్తరించిన ఈ స్థలాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

పల్లె వెలుగు

బుధవారం 17-09 -2025

# ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది,,





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదోని దగ్గర మెడికల్ కాలేజీని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, పార్టీ పార్లమెంటు రాష్ట్ర కార్యదర్శి కే జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, మహిళ రాష్ట్ర కార్యదర్శి శశికళ, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, పరిశీలించారువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదోని దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గరకు సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు. ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది, ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా అయినవని మిగిలిన కాలేజీలు దాదాపు పూర్తిగా కావస్తున్నాయని ఆదోని మెడికల్ కాలేజ్ కు 400 కోట్లతో ఏర్పాటు చేశారని ఇప్పటికే 102 కోట్లు మెడికల్ కాలేజ్ కు ఖర్చుపెట్టారని,

ఈ కాలేజీలు సంవత్సరానికి 150 సీట్లు ప్రకారం ఐదు సంవత్సరాలకి 750 మంది విద్యార్థులు ఇక్కడ చదవచ్చు అని,ఈ ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తి ఏర్పాటయితే ఐదు నియోజకవర్గాల ప్రజలకు ఇక్కడ వైద్యం అందుతుందని ఉద్దేశంతో ఇక్కడ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని,అలాంటి కాలేజీని ఈ కూటమి ప్రభుత్వం పశువులు దొడ్డిగా మార్చారని, ఇలాంటి కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదల ప్రజలకు విద్య వైద్యం దూరం చేయాలనే దురుద్యోషంతో కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ జీవోను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు కట్టించి విద్య వైద్యం పేదలకు అందించాలని లేకపోతే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రైవేటీకరణ రద్దుచేసి ప్రభుత్వము ద్వారా పేద విద్యార్థులకు విద్య వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ మండల పట్టణ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు సర్పంచులు, వార్డ్ ఇన్చార్జిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా సీనియర్ పాత్రికేయుడు మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

## సీనియర్ జర్నలిస్టులు, సహచరులు ఘనంగా అభినందనలు

**పల్లె వెలుగు వ్యవసాయ రిపోర్టర్ సెప్టెంబర్ 16** నందిపత్రిక కార్యాలయంలో మంగళవారం సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా సీనియర్ జర్నలిస్టులు, రిపోర్టర్లు, సహచరులు పాల్గొని ఆయనను అభినందించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మహేష్ యాదవ్ కేక్ కట్ చేశారు. ఈ సందఠరేగా పత్రికా రంగానికి ఆయన అందిస్తున్న సేవలను ప్రముఖులు గుర్తుచేసి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ప్రస్తుతం ప్రింట్ మీడియా సంక్షోభంలో ఉన్న తరుణంలో నంది పత్రిక మరియు పల్లె వెలుగు దినపత్రికలను విజయవంతంగా పాఠకుల కు చేరువ చేయడం అభినందనీయమనీ పలువురు కొనియాడారుఈ వేడుకలకు ప్రజారిపబ్లిక్ ఎడిటర్ నాగేంద్ర, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్ రెడ్డి,

నంది పత్రిక సీనియర్ రిపోర్టర్లు వెంకట్,సుధీర్, సీనియర్ సుబ్బు, పల్లెవెలుగు రిపోర్టర్ శివకుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ రిపోర్టర్లు హాజరై మహేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందఠరేగా పత్రికా సహచరులు ఆయనతో అనుభవాలను పంచుకున్నారు. సమాజ సమస్యలపై నిష'తో రిపోర్టింగ్ చేస్తున్న మహేష్ యాదవ్ కృషి అందరికీ ఆదర్శమని పలువురు పేర్కొన్నారు.



# ఆదోని మెడికల్ కళాశాలపై ప్రైవేటీకరణ కుట్ర





## వైసీపీ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఆదోని మాజీ వైసీపీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 17** ఆదోని ప్రజలకు ఆశాకిరణం కర్నూలు జిల్లాలోని ఆదోని పట్టణంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల స్థానిక ప్రజలకు పెద్ద ఊరటగా మారినట్లు వైసీపీ జిల్లా అధ్యక్షుడు %యాం% మోహన్ రెడ్డి, ఆదోని వైసిపిమాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి కళాశాల ప్రాంగణాన్ని సందర్శించారు.

**జగన్ ఆమోదించిన ప్రాజెక్టు** 2021లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్టును ఆమోదించి ?475 కోట్ల వ్యయంతో ప్రారంభించారు. 430 పడకల బోధనాస్పత్రి, ఆధునిక హాస్టళ్లు, లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్, సెంట్రల్ కిచెన్, లాండ్రీ, మోర్చరీ వంటి ఆధునిక సదుపాయాలు ఇక్కడ నిర్మాణంలో ఉన్నాయని ఆయన వివరించారు.

**మోడల్‌పై ఆగ్రహం** అయితే, ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కళాశాలను మోడల్‌లి పేరుతో ప్రైవేటు బినామీల చేతుల్లోకి అప్పగించే యత్నం చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ప్రజల కలలను కన్న ప్రాజెక్టును ప్రైవేటీకరించడం దోపిడీ తప్ప మరేమీ కాదు" అని అన్నారు.

**పెరిగిన ఫీజులు** ప్రతిపాదనల ప్రకారం, ప్రభుత్వ కళాశాలలో కూడా %చీ=×% కోటా ఫీజులు భారీగా పెరుగుతున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం నిర?యించిన ?20 లక్షల బదులుగా ఇప్పుడు ?57.5 లక్షలకు పెంచడం సాధారణ కుటుంబాలకు పెద్ద దెబ్బ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆదోని వైసిపిమాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భూముల లీజు, ప్రైవేటు దోపిడీ** ప్రభుత్వ భూములను ఎకరానికి కేవలం రూ.100కే లీజు ఇవ్వడం, ఆసుపత్రి సేవలన్నిటిపై వసూళ్ల హక్కు ప్రైవేట్ వారికి ఇవ్వడయ %ఖశ్రీశ్రీ% ఇవి ప్రజా ప్రయోజనాల కోసం కాదు, బినామీల దోపిడీకి మార్గం సుగమం చేస్తున్నాయని మండిపడ్డారు. ఉద్యమాలకు అందరూ సిద్ధం కావాలన్నారు"ఆదోని మెడికల్ కళాశాల ప్రజల భవిష్యత్తు, వారి ఆరోగ్యానికి ప్రతీక. ఒక్క ఇటుక కూడా ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనీయం. అవసరమైతే ప్రజా ఉద్యమాలకు దిగుతాం" అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ %మీూా% సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఇన్‌చార్జ్ అధిమూలపు సతీష్, రాష్ట్ర పార్లమెంట్ కార్యదర్శి %ఖ%. జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బుట్టా ప్రతుల్, రాష్ట్ర మహిళా కార్యదర్శి శశికలతో పాటు, శేసిరెడ్డి, మరియు ఆదోని వార్డు కౌన్సిలర్లుమరియు సర్పంచులు పాల్గొన్నారు





# ఆదోని జిల్లాగా ప్రకటించాలి

## ఆదోని జిల్లా సాధన సమితి కమిటీ డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 17...**ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆదోని సాధన కమిటీ, విద్యార్థి, ప్రజా సంఘాలు, మరియు పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదోని రెవెన్యూ డివిజన్ ను ఆదోని జిల్లాగా వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కొత్త జిల్లాల ప్రస్తావనలో ఆదోని ఆదోని కూడా ఉంది. అయినా ఈ మధ్యకాలంలో పది, పదయిదు రోజుల నుంచి ఆదోని జిల్లా ప్రస్తావన లేదు, కావున ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వాన్ని కోరడ%శీ% అయిందన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, (ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, భారతీయ జనతా పార్టీ) కలసి ఆదోని జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కావున పార్టీలకు అతీతంగా, ప్రజా సంఘాలకు అతీతంగా, విద్యార్థి సంఘాలకు తీర్థంగా మరియు అన్ని అసోసియేషన్ సంఘాలు కూడా పాల్గొనాలని పేరుపేరున కోరడమైనది. కావున ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మంగళ ఆంజనేయస్వామి గుడి యందు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలని కోరడమైనది. ఈ సమావేశంలో ఆదోని జిల్లా సాధన కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థుల సంఘాల నాయకులు, బి ఎస్ పి పార్టీ నాయకులు, పి ఓ డబ్ల్యు నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా పై రైతులకు అవగాహన



**దొర్నిపాడుసెప్టెంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది లో భాగంగా రైతులకు నానో యూరియా వాడికంపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల నిర్వహించారు, ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ.మోతాదుకు మించి ఎరువులు వాడకూడదని తెలపడం జరిగింది.అలాగే ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ఆర్ బి కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# మాతృభూమికి కళార్చన కాంపిటీషన్ నందు 126 బహుమతులు సాధించిన గురు రాజా విద్యార్థులు.





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కళారాదన సంస్థ వారు నిర్వహించిన మాత ృభూమికి కళార్చన .. 2025 పోటీల నందు ఏకంగా 126 బహుమతులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి తెలిపారు. స్కూల్ ప్రాంగణంలో బహుమతులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందన సభను ఏర్పాటు చేసి గోల్డ్, సిల్వర్ మెడల్స్ ను అందజేశారు . మాత ృభూమికి కళార్చన పోటీల నందు ప్రవేశించిన ప్రతి విభాగంలో అత్యధిక బహుమతులు సాధించారు. క్విజ్ కాంపిటీషన్ నందు ప్రథమ, ద్వితీయ బహుమతులు కవితా రచన, చిత్రపట విశ్లేషణ ,లఘు చలనచిత్ర విశ్లేషణ ,తెలుగు హిందీ ఇంగ్లీష్ వకృత్వం తెలుగు హిందీ ఇంగ్లీష్ వ్యాసరచన, చిత్రలేఖనం, స్పాట్ డ్రాయింగ్ ,స్పాట్ ఎలక్యూషన్ ,, కిండర్ గార్డెన్ చిన్నాల ఇంగ్లీష్ రైమ్స్ ,పద్య పఠనం , తెలుగు హిందీ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, కవితా గానం, కథ చెప్పడం, తెలుగులో మాట్లాడుదాం, శాస్త్రీయ న ృత్యం , ఆధునిక న ృత్యం ఇలా ప్రవేశించిన ప్రతి విభాగంలో మా విద్యార్థులే అత్యధిక బహుమతులు సాధించారు అనడానికి ఈ బహుమతిలే నిదర్శనమని తెలుపుతూ విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. ఈ సందఠరేగా డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ ఈ రకమైన పోటీల్లో పాల్గొనడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న స ృజనాత్మకతను ,భాషా, విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, వారిలో పోటీతత్వాన్ని ప్రేరేపిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధించడానికి ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. నంద్యాల జిల్లాలో అత్యధిక బహుమతులు మా విద్యార్థులే సాధించారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము అని తెలిపారు. విద్యార్థుల విజయాలకు చక్కని శిక్షణ అందజేసిన ఉపాధ్యాయ బ ృందాన్ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# నానో ఎరువులతో పంటకు మేలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16** : నానో ఎరువులు వాడకం వల్ల పంటలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. మంగళవారం బండి ఆత్మకూరులోని రైతు సేవా కేంద్రంలో సిబ్బందికి ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా ఏవో మాట్లాడుతూ ఖరీఫ్ 20 25 సాగు చేసిన పంటలు వివరాలను నమోదు చేయుటకు సెప్టెంబర్ 30వ తారీకు చివరి తేదీ కనుక ప్రతి సర్వే నెంబరు ల్యాండ్ పార్సల్ పంట నమోదు చేయాలని సిబ్బందికి ఏవో సూచించారు. నానో ఎరువు లైన నానో డిఏ పి నానో యూరియా ఉపయోగాలు జీవన ఎరువుల వినియోగంపై సిబ్బందికి ఏవో అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా నానో ఎరువుల వినియోగం అలాగే అతిగా యూరియా వాడకం వల్లగా కలుగు నష్టాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి రైతు సేవ కేంద్రం ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమం కార్యచరణ ప్రణాళిక ద్వారా పకడ్బందీగా ముందస్తుగా టోకెన్లు జారీ చేసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి రైతుకు మూడు బస్తాలు ప్రతి దఫాలో ఇవ్వాలని సిబ్బందికి ఏవో సూచించారు.

**నానో యూరియాతో పంటకు మేలు** ఆడ లీటరు నానో యూరియా బస్తా సంప్రదాయ ఎరువులతో సమానమని, ఇది మార్కెట్లో బస్తా ఎరువు కంటే తక్కువ ధరకు లభిస్తుందని ఏవో పవన్ తెలిపారు. రైతులు సాధారణంగా పైరుకు నత్రజని అందించే యురి యాను పై పాటుగా మూడు నుంచి నాలుగు సార్లు వేస్తారు. ఇందులోని 30 నుంచి 50% వరకు పంట వినియోగించుకుంటుందని అన్నారు. మిగతాదంతా వ ృధా కావడంతో పాటు గాలి, నేల, నీటిని కలుషితం చేస్తుందని నానో యురియా వాడకంలో ఇలాంటి ఉండవ ని అన్నారు. నానో ఏరియా కణాలు చిన్నవిగా ఉండటం వల్ల పంటకు 80 శాతం కంటే ఎక్కువగా చేరుతుందని, మొక్కలకు నత్రజని అందిస్తూ కిరణజన్య సంయోగ క్రియ పెంచుతుందని అన్నారు. రైతులకు ఖర్చు తగ్గుతుందని అన్నారు. రవాణా భారం కూడా తగ్గుతుందని,అర లీటర్ నానో యూరియా బాటిల్ సులభంగా ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు అని అన్నారు. లీటరు నీటికి 2-4మీ,లీ, కలిపి పంట ఎదుగుదల దశలో ఆకులపై పిచికారి చేయాలని, ఎకరాకు లీటర్ నాను యూరియా సరిపోతుందని అన్నారు. పంట వేసిన 20 -25 రోజులకు ఒకసారి 45 రోజుల దశలో మరోసారి పిచికారి చేయాలని యూరియా ద్రవ రూపంలో ఉండటంతో ఆకులపై పిచికారి చేసినప్పుడు గ్రంధాల ద్వారా సులభంగా లోనికి వెళ్తూ మొక్క అన్ని భాగాలకు చేరుకుంటుందని అన్నారు. అవసరం మేరకు మొక్కలు పీల్చుకున్న తర్వాత మిగతాది మొక్కలు ఇతర భాగాల్లో నిలువ ఉంటూ అవసరమైనప్పుడు విడుదల చేసి మొక్కలు త్వరగా నత్రజని గ్రహించి తక్షణ ప్రభావం చూపుతోందని అన్నారు. ఆకుల్లో పెరుగుదల మెరుగుపడుతుందని, పంట దిగుబడి పెంచుతుందని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయం విస్తరణ అధికారులు లక్ష్మయ్య, అశ్రఫ్, హిమబిందు, అన్ని రైతు సేవా కేంద్ర సిబ్బంది తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

# నంద్యాల పట్టణ చిరు వ్యాపారాలు రోజు వారి గేట్లు ఎవరికి కట్టవద్దు.

## మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా.

**పల్లె వెలుగు నంద్యాల.** నేడు నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకులు నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా ని కలిసి నంద్యాల పట్టణ చిరు వ్యాపారులకు మున్సిపల్ అధికారులు గత వారం రోజుల నుండీ రోజు వారి గేట్లు వసూలు చేస్తున్న విషయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ద ృష్టికి తీసుకురావడం జరిగింది.

మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ నంద్యాల పట్టణము లోని చిరు వ్యాపారులకు జనవరి నెల 31వ తేదీన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశములో రోజు వారి గేట్లు రద్దు చేస్తున్నట్లు కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది అని, అదేవిధముగా నే 2024౹ 2025 వ సంవత్సరపు ప్రభుత్వ గేజిట్ నందు కూడా చిరు వ్యాపారుల గేట్ల రద్దు అంశాన్ని పొందు పరచడం జరిగిందని తెలిపారు. కావున నంద్యాల పట్టణములోని చిరు వ్యాపారాలు ఎవ్వరు కూడా రోజు వారి గేట్లు కట్ట వద్దని, ఎవరన్నా వ్యక్తులు చిరు వ్యాపారుల వద్ద గేట్లు వసూలు చేస్తున్నట్లు తెలిస్తే వారి మీద కఠిన మైన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ, ఈ విషయాన్ని కమీషనర్ తో మాట్లాడుతానని చిరు వ్యాపారులకు చైర్ పర్సన్ హామీ ఇవ్వడం జరిగింది. చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ స్ట్రీట్ వెండింగ్ వెలేర్ యాక్ట్ 2014 అదారంగా సుప్రీం కోర్ట్ ఆర్డర్ 2016 ప్రకారంగా, మేము గత ప్రభుత్వ ములో స్థానిక మ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ని సంప్రదించి పదే పదే మా విన్నపన్ని విన్నవించుకోగ అప్పటి మున్సిపల్ కమీషనర్ తో చర్చించి చిరు వ్యాపారులది న్యాయమైన దే అని భావించి మున్సిపల్ కౌన్సిల్ తో గేట్ల రద్దును తీర్మానం చేయించి చిరు వ్యాపారుల కు న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణాన్ని మరియు ప్రభుత్వ గేజిట్ ను కూడా దిక్కరిస్తూ మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ కి గాని, కౌన్సిల్ సభ్యులకి గాని తెలపకుండా గేట్లను వసూలు చేయడం మొత్తం కౌన్సిల్ నే అవమానించినట్లు భావిస్తున్నామని తెలిపారు. కావున చైర్ పర్సన్ , కౌన్సిల్ సభ్యులు మా చిరు వ్యాపారులకు అండగా ఉండి న్యాయం చేసే విధముగా సహరించాలని కోరడం జరిగింది. ఈ సందరమేుగా చైర్ పర్సన్ కి మరియు కౌన్సిల్ సభ్యులకు క ృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రద్దు చేయబడిన గేట్లను అనధికారికంగా మళ్ళీ వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నా మున్సిపల్ కమీషనర్ మీద చట్ట పరమైన చర్యలు చేపట్టి మా చిరు వ్యాపారులని కాపాడండి అని తెలుపుతూ చిరు వ్యాపారాలు ఎవ్వరు కూడా రోజు వారి గేట్లు కట్టవద్దని, మున్సిపల్ అధికారులు వచ్చి గేట్లు కట్టాలి అని అడిగితె మా ద ృష్టికి తీసుకు రావాలని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా , వైస్ ఛైర్మెన్ గంగి శెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు సాదిక్, ఆరిఫ్ నాయక్ అబ్దుల్ కలాం, చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మదార్ వలి, కార్యవర్గ సభ్యులు నబి రసూల్,సాయి, గురప్ప, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల దస్తావేజు లేఖర్ల త్వరలో సమ్మె



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్)18-9-2025 తేదీ నుండి 20-9-2025 తేదీ వరకు అనగా గురు, శుక్ర, శనివారములు వరసగా (3) మూడు రోజులు తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు ఫరూక్, రమేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. కావున పై సమస్యలను ప్రభుత్వం వారు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సంజీవరావ్, సుబ్రహ్మణ్యం, గిరిబాబు, రామక ృష?, ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఈ ఈ టి - 2025 లో మెరిసిన బాల అకాడమీ ఆణిముత్యం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ, రవీంద్ర హై స్కూలు పాఠశాలలో 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న దగుడు.రమ్యశ్రీ నేషనల్ ఎలిజిబిలిటి కమ్ఎంట్రన్స్ టెస్ట్ - 2025 (ఎన్ ఈ ఈ టి) లో ర్యాంకును సాధించడం జరిగినది. ఈ సందరమేుగా పాఠశాల విద్యార్థి అయిన దగుడు. రమ్య శ్రీ మాట్లాడుతూ ఈ రోజు ఈ నా విజయానికి ముఖ్య కారణము మా పాఠశాలలో చదువుకున్న విద్యనే పునాది అని ఇంతటి చక్కటి వాతావరణం కలిగిన పాఠశాల లో నేను చదువుకోవడము నాకు ఎంతో ఆనందము గా ఉన్నదని , పాఠశాల డైరెక్టర్ రవీంద్ర కి, కరస్పాండెంట్ శ మాధవీలత కి నా హ ృదయపూర్వక నమస్కారములు అని తెలిపింది. అనంతరం పాఠశాల డైరెక్టర్ రవీంద్ర , మరియు కరస్పాండెంట్ మాధవీలత మేడమ్ గారి తమ పాఠశాల విద్యార్థిని అభినందించి, ఇంకా మరెన్నో విజయాలు భవిష్యత్తులో సాధించించాలని, కోరుతూ తమ విద్యార్థిని సన్మానించడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16:** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన పాపిశెట్టి వర్మ రాయల్ సింహ(21) అనే యువకుడు ఉడివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మెసేజ్ జగన్మోహన్ మంగళవారం తెలిపారు. పాపిశెట్టి వర్మ రాయల్ సింహ తాగుడుకు బానిసై ఇంట్లో గొడవపడి ఇంట్లోకి వెళ్లి డోర్ వేసుకుని ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడని తెలిపారు. ఈ మేరకు మ ృతుడి తండ్రి పాపిశెట్టి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జగన్మోహన్ వివరించారు.

# సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 16** బ్రహ్మంగారి మఠం మండలం లో సమేవేశంలో ప్రతి విభాగానికి సంబంధించిన పూర్తి స్థాయి రిపోర్ట్ తెలుసుకొని ప్రజా సమస్యల మీద వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని తెలియ జేయడం జరిగింది.బిముఖ్యంగా త్రాగు నీరు, వ్యవసాయం, రోడ్లు, వైద్యం , విద్యుత్ మరియు ఇరిగేషన్ విభాగాలకు సంబంధించి పలు సమస్యలు ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకొని రాగ, సంబంధింత అధికారులకు తగిన సూచనలు అందించి పరిష్కరించమని ఆదేశాలివ్వటం జరిగింది.ప్రతి విభాగానికి సంబంధించిన సమస్యలు చాల క్షున్నంగా పరిశీలించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ని ప్రజా ప్రతినిధులు అందరూ అభినందించటం జరిగింది. ఈ సమావేశంలో అన్ని విభాగాలకు సంబంధించిన మండల అధికారులు పాల్గొన్నారు.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై వైద్యుల వివరణ

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16 . పల్లె వెలుగు** ):నెరవాటి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ వినోద్ కుమార్, వైద్యం అందించిన డాక్టర్ ఫాతిమా మీడియాతో మాట్లాడుతూ వివరణ ఇచ్చారు.ఈనెల 12వ తేదీ రాత్రి హాబీబా అనే 20 సంవత్సరాల గర్ిణీ స్త్రీ ప్రసవం కోసం అడ్మిట్ చేయడం జరిగింది. డాక్టర్ ఫాతిమా ఎంబీబీఎస్ , ఎండీ స్త్రీ వ్యాధి గైనకాలజీ నిపుణురాలు నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ విభాగం వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ ఫాతిమా చాలా సంవత్సరాల నుండి గైనకాలజీ నిపుణురాలుగా నంద్యాలలో సేవలందిస్తున్నారు. ఈ పేషెంట్ కు కూడా డాక్టర్ ఫాతిమా సాధారణ ప్రసవం కోసం 12వ తేదీ రాత్రి నుండి 13వ తేదీ సాయంత్రం వరకు ప్రయత్నించడం జరిగింది. సాధారణ ప్రసవం జరిగే అవకాశం లేకపోవడంతో రోగి బంధువులకు వివరించి 13వ తేదీ సాయంత్రం సిజేరియన్ ఆపరేషన్ బిడ్డను బయటకు తీయడం జరిగింది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత అకస్మాత్తుగా తల్లి ఆయాస పడడం జరిగింది. దానికి సంబంధించిన వైద్యం చేస్తుండగా రోగి పరిస్థితి త్వరితగతిన తీవ్రం కావడంతో ఒక బాటిల్ రక్తం ఎక్కించి ,నాడి పడిపోతుండడంతో దానికి సంబంధించిన ఇంజక్షన్లు ఇచ్చి రోగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో ఎన్ఐఐటిసి ఐసీయూకి దగ్గరుండి తీసుకువెళ్లడం జరిగింది.

అక్కడ ఐసియు వైద్యులు రోగిని బ్రతికించడానికి అవసరమైన చికిత్సలన్ని చేసినప్పటికీ, రోగి పరిస్థితి క్రమేన ప్రమాదకర స్థితికి చేరుకుని మ ృతి చెందడం జరిగింది. పేషెంట్ మ ృతి చెందడం పట్ల తీవ్ర విచారాన్ని, ఆవేదనను వ్యక్తం చేస్తున్నాం.

ఈ గర్ిణీ స్త్రీ కి ప్రసవం నిర్వహించడంలో గాని, సిజేరియన్ ఆపరేషన్ చేయడంలో, పేషెంట్ కు అకస్మాత్తుగా సమస్యలు ఉత్పన్నమైన సమయంలో వైద్య పరంగా చేయవలసిన చికిత్సలు, జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఏ సమయంలో కూడా వైద్యులు నిర్లక్ష్యం చూపలేదు. నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ అరుణకుమారి ప్రధానంగా సంతానలేమి చికిత్సలు అందిస్తుండగా, ప్రసవాలు డాక్టర్ ఫాతిమా చేయడం జరుగుతున్నది. డాక్టర్ ఫాతిమా శిక్షణ పొందిన గైనకాలజీ స్పెషలిస్ట్ మరియు సుదీరకాలంగా అనుభవమున్న వైద్యురాలు.ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ తమ దగ్గరికి వచ్చిన రోగికి మంచి చికిత్స అందించి బాగు చేయాలనే ప్రతి వైద్యుడు కోరుకుంటాడని ,అకస్మాత్తుగా చికిత్స సమయంలో రోగి పరిస్థితి తీవ్రమైనప్పుడు రోగి ప్రాణాలు కాపాడడం కోసం తన వంతు ప్రయత్న లోపం లేకుండా వైద్యం అందించడం జరుగుతుందన్నారు.కొన్నిసార్లు రోగి అంతర్గత అవయవాల స్థితిగతులను బట్టి, ఇదివరకే ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలు, జబ్బు తీవ్రతను బట్టి, వైద్య ప్రయత్నాలు ఫలించక రోగి మ ృతి చెందడం జరుగుతూ ఉంటుంది. ఇది రోగి బంధువులకు తీవ్ర విచారాన్ని, ఆవేదనను కలిగిస్తుంది అనడంలో సందేహం లేదు. అదేవిధంగా వైద్యం అందిస్తున్న వైద్యులకు కూడా తమ దగ్గర చికిత్స పొందుతున్న రోగి మరణిస్తే వారికి కూడా ఎంతో విచారం, బాధా కలుగుతుంది. ఎంతోమంది రోగులకు మంచి చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన వైద్యులు, ఏదైనా ఒక రోగిని కాపాడలేని పరిస్థితి వస్తే , వెంటనే వారిపై తీవ్ర ఆరోపణలు చేయడం, చికిత్సలో లోపం జరిగిందని దురాషలాడడం సరికాదన్నారు. తమ రోగికి అందించిన చికిత్సలో లోపం జరిగిందని భావిస్తే రోగి బంధువులు చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందన్నారు. అంతే గాని ఆవేశంలో వైద్యులపై, వైద్య సిబ్బందిపై దాడులు చేయడం, ఆసుపత్రి ఆస్తులు, పరికరాలు ధ్వంసం చేయడం సరికాదన్నారు.



# ముస్లిం రచయితల సంఘం నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో తెలుగు, ఉర్దూ, హిందీ భాషల్లో మిలాదున్నబి కవి సమ్మేళనం.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ముస్లిం రచయితల సంఘం, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో గురువారం,25 సెప్టంబర్,2025 ఉదయం 9-30 నిమిషాలకు నవభారత్ హై స్కూల్, నూనెపల్లె నందు "మిలాద్ - ఉన్- నబి" ముహమ్మద్ ప్రవక్త (స ) జన్మదినాన్ని పురస్కరించుకొని, " ముహమ్మద ప్రవక్త జీవిత (స )విశేషాలు అంశం పై తెలుగు /హిందీ/ ఉర్దూ మాధ్యమంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ముస్లిం రచయితల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం.ఎండి. రఫీ పత్రికా సమావేశంలో తెలిపారు. ఆసక్తి కలిగిన కవులు, రచయితలు, సాహితీ ప్రియులు, సాహితీవేత్తలు మొదలగువారు పాల్గొని కవితలు వినిపించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మురసం వ్యవస్థాపక మరియు గౌరవఅధ్యక్షులు మరియు జాతీయ కవి,షేక్ కరీముల్లా, మండల విద్యాధికారి అబ్దుల్ కరీం,ముస్లిం రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ సమద్, అరసం జిల్లా అధ్యక్షులు ఎస్ ముర్తుజా హాజరవుతారని తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనేవారు ఫోన్ ద్వారా మరియు వాట్సాప్ మెసేజ్ ద్వారా వివరాలను క్రింది చరవాణి నంబర్లకు 9949731408. 9533249717:. 22-09-2025 తేదీ సాయంత్రము 5-00 గంటలలోగ నమోదు చేసుకోవలసిందిగా రఫీ తెలిపారు.

# కమ్మరిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

**శిథిలావస్థకు చేరిన కమ్మరచెడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.**
**ఆరు సంవత్సరాలకి భవనం శిథిలావస్థ స్థితిలో.**
**భవనాన్ని పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 16** ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) తీవ్రమైన శిథిలావస్థకు చేరుకుంది. భవనం పరిస్థితి ప్రమాదకరంగా మారడంత, రోగులు మరియు సిబ్బంది భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్పందించిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామక ృష?,పార్టీ నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు.ఆసుపత్రిలోని గదులు, పైకప్పులు, గోడలు పెచ్చులూడి, ఏ క్షణంలోనైనా కూలిపోయే స్థితిలో ఉండటాన్ని రామక ృష? పరిశీలించారు. ఈ పరిస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వైద్య సేవలు అందించడం సరికాదని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఆసుపత్రి సందర్శన అనంతరం, రామక ృష? జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డీఎంహెచ్వో)తో ఫోన్లో మాట్లాడారు. కమ్మరచేడు పీహెచ్సీ భవనం ప్రమాదకర స్థితిలో ఉందని, తక్షణమే మరమ్మతులు చేయించాలని కోరారు. ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వీలైనంత త్వరగా మరమ్మత్తులు ప్రారంభించి, భవనాన్ని పునరుద్ధరించాలని డి ఎం హెచ్ ఓ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల పక్షాన నిలబడి, సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తామని పార్టీ తరపున వారు హామీ ఇచ్చారు.

# స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

## ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం కార్యక్రమం.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 16** ఎం సి హెచ్ ఆసుపత్రి ఆదోని నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం 17/09/2025 నుండి 02/10/ 2025 వరకు జరుగును.ఇందులో భాగంగా స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు పాల్గొని రోగులకు సేవలు అందిస్తారు. ఇందులో భాగంగా గర్ిణీ స్త్రీలకు పరిక్షలు మరియు చిన్న పిల్లల లో ఎదుగుదల లోపల గురించి, పౌష్టిక ఆహరం గురించి, సాధారణ వ్యాధుల గురించి, టీకాల తనిఖీ తదితర వ్యాధుల గురించి సంబంధిత వైధ్యులు అవగాహన కల్పి%శీ%చి సేవలు అందిస్తారు. పై కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి నందు ఒక రోజు రక్తదాన శిభిరం నిర్వహించ బడుతుంది.




# శ్రీశైలంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం పై ఆది దంపతుల విహరింపు పాల్గొన్న పాల్గొన్న ఈవో శ్రీనివాసరావు దంపతులు





**పల్లె వెలుగు శ్రీశైల** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఈరోజు ఆరుద్ర నక్షత్రం సందరరేగా లోకాకల్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఆలయ ఈవో ఎం శ్రీనివాసరావు దంపతులు స్వర?రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు అరుద్ర నక్షత్రం సందరరేగా వేకువజామునే శ్రీమల్లికార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించి అనంతరం స్వర?రథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు స్వర?రథాన్ని ఆలయ ఎదురుగల గంగాధర మండపం నుండి నంది మండపం వరకు మళ్ళీ నంది మండపం నుండి గంగాధర మండపం వరకు భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు,గిరిజనుల న ృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది స్వర?రథోత్సవంలో వందలాదిగా స్థానికులు,భక్తులు తరలివచ్చి స్వర?రథోత్సవం తిలకించారు స్వర?రథంలో ఆసీనులైన శ్రీస్వామి అమ్మవారు ఆలయ ప్రధాన వీధిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈస్వర?రథోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.....

## వేగవంతంగా రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకుల నిర్మాణం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** చెంచు కాలనీలలో వేగవంతంగా రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులు నిర్మాణం పనులు జరుగుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం ఆయన రుద్రవరం మండలంలోని చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో జల జీవన్ మిషన్ కింద దాదాపు రూ 39 లక్షల నిధులతో రక్షిత మంచి నీటి సరఫరా ట్యాంకు నిర్మాణ పనుల ను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతి ఇంటికి మంచి నీటిని అందించేందుకు రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులను మంజూరు చేసినదన్నారు. ఈ ట్యాంక్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. పనులు కూడా నాణ్యతగా ఉన్నాయని ఆయన తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**సి బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 16** సి బెళగల్ మండల పరిధిలోని బూరందొడ్డి గ్రామానికి చెందిన హరిజన పిలిప్ అనే రైతు అప్పుల బాధ తాళలేక మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన రెండు ఎకరాల పొలంతో పాటు, మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి, తదితర పంటలను సాగు చేస్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి పంటలు చేతికి రాక పోవడంతో దాదాపు 7 లక్షల వరకు పెట్టుబడికి చేసిన అప్పులు మిగిలాయి. అప్పు ఇచ్చిన యజమానులు తీర్చాలని అడగడంతో ఎలా తీర్చాలో నని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సంతానం. ప్రభుత్వం ఆదు కోవాలని కుటుంబీకులు కోరుచున్నారు.

## ఉల్లి పంటలను పరిశీలించిన మండల తహసిల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారి.



**సి బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 16** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సి.బెళగల్ మండలంలోని రైతు సేవ కేంద్రం మరియు కంబదహాలు గ్రామ పరిధిలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మండల రెవెన్యూ అధికారి (తహసిల్దార్) వెంకటలక్ష్మి క్షేత్రస్థాయిలో సాగుతున్న ఉల్లి పంటలను పరిశీలించడం జరిగినది. ఉల్లి సాగు చ్టేసిన సలహా సూచనలను తెలిపారు.రైతులకు ఉల్లిపంటను కనీసం 100%--%120 రోజుల తర్వాత మాత్రమే కోత చేయాలి. అప్పుడు పంట పూర్తిగా పరిపక్వమై మంచి దిగుబడిని ఇస్తుంది.కోత అనంతరం ఉల్లిని 10%--%15 రోజులు బాగా ఆరబెట్టి, తేమ లేకుండా చేసిన తర్వాత తప్పనిసరిగా గ్రేడింగ్ చేసి మార్కెట్ యార్డ్‌కు తీసుకురావాలి.పరిశుభ్రంగా గ్రేడింగ్ చేసిన ఉల్లిపంటకు మరియు సరైన సమయంలో కోత చేసిన పంటకు మార్కెట్లో మంచి ధర లభిస్తుంది 110%--%120 రోజులు తర్వాత కోసిన పంటకు మరియు 10%--%15 రోజులు ఆరబెట్టి,గ్రేడింగ్ చేసిన పంటకే సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది,అని రైతులకు తెలియజేశారు.నిదానంగా ఉల్లిని మార్కెట్‌కు తీసుకొచ్చే రైతులకు కూడా మద్దతు ధర లభిస్తుంది. కాబట్టి తమ పంటను బాగాఆరబెట్టి,గ్రేడింగ్ చేసిన ఉల్లిపంటను మాత్రమే మార్కెట్ యార్డ్‌కు తీసుకురావాలని రైతులకు తెలియజేశారు.క్వింటంనకు750 రూపాయల నుంచి ప్రభుత్వం మద్దతు ధర క్వింటంనకు 1200 రూపాయలు ప్రకటించింది.కాబట్టి అందరూ సాగుచేసినటువంటి ఉల్లి పంటను కచ్చితంగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,వివిఎ,ఆసిఫ్,ఎంపిఈఓలు, సునంద, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.



## టిడిపి సీనియర్ కార్యకర్త రూబెన్ మృతి: పూల మాలలు వేసి సంతాపం తెలిపిన మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి:

**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త రూబెన్ ఈనెల 16వ తేదీన ఉదయం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి చెన్నూరు గ్రామానికి చేరుకుని, రూబెన్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అన్ని విధాలుగా తమ కుటుంబానికి అండ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రూబెన్ మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈయన వెంట టిడిపి నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.



## నంద్యాలను అభివృద్ధి చేసిన ఘనత మంత్రి ఫరూక్ కే సాధ్యం - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాలను అభివృద్ధి చేసిన ఘనత మంత్రి ఫరూక్ కే సాధ్యమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్. పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల పద్మావతినగర్ లో సి.సి.రోడ్డు నిర్మాణం నాలుగు నెలల్లో పూర్తి చేసిన ఘనత మంత్రి ఫరూక్ కే దక్కుతుందన్నారు. నంద్యాలలో మెడికల్ కళాశాల పూర్తయిందని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని, మెడికల్ కళాశాల పనులు ఇంకా 70 శాతం పూర్తికావాల్సి ఉందని, తాము వాటిని పూర్తి చేస్తామన్నారు. మెడికల్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న సమయంలో అక్కడ నేతలతో కలిసి ప్రెస్ మీట్ పెట్టడం దారుణమన్నారు. కేంద్ర నిధులు 17 కళాశాలలకు విడుదల చేస్తే అయిదు కళాశాలలు కూడా అసంతృప్తితో పూర్తి చేశారని ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం మెడికల్ విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ వెళ్లి విద్యార్థులను భాద పెట్టారన్నారని. నంద్యాల మెడికల్ కళాశాలలో వసతులు లేకుండా అసంతృప్తిగా నిర్మాణం చేసి నా హయంలోనే మెడికల్ కళాశాల పూర్తి అయిందని చెప్పడం ప్రజలు నవ్వుతున్నారని అన్నారు. గతంలో కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అప్పటి వైద్యశాఖామంత్రి ఎన్ఎండి ఫరూక్ ఎన్నో నిధులు మంజూరు చేశారన్నారని . కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చూసి ఓర్చుకోలేక పోతున్నారన్నారు అన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలంటే నిరంతర ప్రక్రియ అని, ఏడాదికో, రెండేళ్లకో పూర్తికాదన్నారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి చెందుతుందన్నారు. నంద్యాల పట్టణాన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తామని ఫిరోజ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది రామచంద్రరావు, కౌన్సిలర్లు ఖండే శ్యామ్ సుందర్ లాల్, నాగార్జున, దూదేకుల జైనబి, శ్రీదేవి, మాజీ కౌన్సిలర్లు మధు సాయి, శివశంకర్, కొండారెడ్డి, కృపాకర్, వార్డు ఇంచార్జ్ లు సాయిరామ్, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ ,దూదేకుల ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా ఓజోన్ డే:

### పర్యావరణ పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యం: కళాశాల ప్రిన్సిపల్ డా. జి. ఇంద్రావతి




**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** మండల పరిధిలోని యర్ర గుంట్ల సమీపంలోని శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 16వ తేదీ న 31వ ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల రసాయన శాస్త్ర శాఖ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. జి. ఇంద్రావతి అధ్యక్షత వహించారు.ఈ సందరరేగా ప్రిన్సిపల్ డా. ఇంద్రావతి మాట్లాడుతూ ఓజోన్ పొర భూమి వాతావర ణంలో ఒక రక్షణ కవచంలాంటి దన్నారు.ఇది సూర్యుని నుండి వచ్చే హానికరమైన యు వి కిరణాలను అడ్డుకుంటుందని తెలిపారు.ఓజోన్ పొరను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఓజోన్ పొర రక్షణ %--% భూమి భవిష్యత్తు నినాదంగా ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. రసా యన శాస్త్ర విభాగ అధ్యాపకు డు , యన్ .సి. సి కో %--% ఆర్డినేటర్ ఖాసిం సాహెబ్ మాట్లాడుతూ... ప్రకృతి మనకు ప్రసాదించిన ఓజోన్ పొర ఒక వరం అని , దాన్ని సంరక్షించడం మన సమాజపు కర్తవ్యం అని హితవుపలికారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం , చెట్లు నాటడం , పర్యావరణా నికి హాని చేసే రసాయనాలను నియంత్రించడం వంటి చర్యల తో ఈ లక్ష్యం సాధ్యమవు తుందని వివరించారు.కార్య క్రమంలో విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్లు , ప్రసంగాలు ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది కూడా ఇందులో పాల్గొని విద్యార్థుల ను ప్రోత్సహించారు.దింతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పర్యావరణ పరిరక్షణలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం అందరికీ ఒక అవగాహన కల్పించారు.

## వెల్టూర్ కబడ్డీ క్యాంప్ సందర్శించిన వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు .

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 16( పల్లె వెలుగు) :** ఉప్పునుంతల మండలంలోని వెల్టూర్ గ్రామంలో కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని మంగళవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాయులు , ఉర్కొండ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందరరేగా క్రీడాకారులకు వారు పలు సూచనలు సలహాలు ఇస్తూ కావల్సిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.అలాగే వెల్టూర్ గ్రామానికి చెందిన బూషిరాజ్ శ్రీను సాయంత్రానికి విద్యార్థిని విద్యార్థులకు అరటిపండ్లు, కోడిగుడ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, గుద్దటి బాలరాజు, డాక్టర్ మురళీ సమ్మదు, లాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన అధికారులు...

### విద్యార్థి సంఘాల వినతులు స్పందించిన అధికారులు...



**హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్16** స్థానిక మండల కేంద్రలోని బాలుర ఎస్సీ వసతి గృహాన్ని పునఃప్రారంభం చేయాలని విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు సబ్ కలెక్టర్ కు పిర్యాదు చేయగా స్పందించిన అధికారులు వసతిగృహాన్ని పరిశీలించడానికి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వెంకటరముడు, డిప్యూటీ తహశీల్దార్ ముకుందరావు, విఆరో మల్లేష్ ,సంక్షేమ అధికారులు నాగముద్దయ్య, సిద్ధప్ప లు మాజీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు పర్యవేక్షించారు.పరిశీలించిన అధికారులు వసతి గృహం అన్ని విధాలుగా అనుకూలంగా ఉంది అని కొన్ని చిన్న చిన్న మరమ్మతులు ఉన్నాయని అన్నారు. అన్ని విషయాలను పై అధికారులకు నివేదికను పంపుతాం అన్నారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభం అయ్యేలా చూడాలని కోరారు.వారు స్పందించి అన్ని విషయాలు పై అధికారులకు తెలియజేసి త్వరగా ప్రారంభించేలా చేస్తాం అని అన్నారు. స్పందించిన అధికారులకు భారత విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు,సి.ఐ.టి.యు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వాలి

**పంటలను ఈక్రాప్ చేయించి బ్యాంకులలో పంట రుణాలు ఇప్పించాలి.**

**రైతు కూలీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందించారు.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 16** ఈరోజు ఆదోని పట్టణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగు అక్కుపత్రాలు ఇచ్చి పంటను ఈ క్రాప్ చేయించాలని అలాగే బ్యాంకులో పంట రుణాలు కోరుతూ ఆదోని తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. వేంకటేష్ మండలం నాయుకులు భాష కౌలు రైతు సంఘం మండలం కార్యదర్శి దస్తగిరి బాషా సత్యనారాయణ రెడ్డి మరియు కౌలు రైతులు పాల్గొన్నారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడారు. మండలం లో చాలా మంది కౌలు రైతులు బ్యాంకు రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేసి అప్పులు పాలవుతున్నారన్నారు. కొంతమంది వడ్డీవ్యాపారాస్తుల వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు కు పాల్పడుతున్నారని అన్నారు. గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వం నుండిఎటువంటిఆర్థిక సహాయం అందక కుటుంబాలు రోడ్డుపాలు అవుతున్నాయన్నారు. కావున కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వ్యవసాయరంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. కొత్త ఖాతా లకు కౌలు కార్డులు ఆన్లైన్లో నమోదు కావడం లేదన్నారు. ఈ విషయం పై అధికార్లకు తెలియజేసి కౌలు కార్డులు అందేవిదంగా చర్యలు తీసుకుంటానని తహసీలధార్ హామీ ఇచ్చారు.

## అంతర్రాష్ట్ర పందుల,మేకల ముఠా అరెస్ట్

**ఒక కోటి 49 లక్షల విలువ చేసే పశువులు స్వాధీనం.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 16** అర్ధరాత్రి అడ్డొచ్చిన వారికి కత్తులతో బెదిరించి దొంగతనం చేస్తున్న 16 మంది ముఠాను అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు.నిందితుల నుండి ఒక కోటి 49 లక్షల విలువచేసే పశువులు రెండు బొలెరో వాహనాలు కారు సీజ్ చేశామని డి.ఎస్.పి హేమలత తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా అంతరాష్ట్ర దొంగల ముఠా వల్ల పట్టణంలో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మరో పదిమందిని గాలిస్తున్న పోలీసులు వివరాలు వెల్లడించిన డిఎస్పి హేమలత.

## ఆలమూరు గ్రామంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు...

### 14,335 టన్నుల ఎరువు లు సీజ్.

**రుద్రవరం.పల్లె వెలుగు:** మండలంలోని ఆలమూరు గ్రామంలో మంగళవారం విజిలెన్స్ ఎనోర్స్మెంట్ అధికారులు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించి 14,335 టన్నుల యూరియా, డి ఏ పి ఎరువులను సీజ్ చేశారు.మండల వ్యవసాయ అధికారి జి. సుమతి ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను తనిఖీచేయడం జరిగింది. ఈ సందరరేగా విజిలెన్స్ వ్యవసాయ అధికారి ఎస్.విశ్వనాథ్ మాట్లాడుతూ ఆలమూరు గ్రామంలోని లక్ష్మి అమృత ఏజెన్సీస్ , జాన్సీ ఏజెన్సీస్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ అనే మూడు దుకాణాలలో ఎరువులు అధిక దరలకు అమ్ముతున్నారనే సమాచారంతొ తనిఖీ చేసి సదరు దుకాణం లో ఉన్న యూరియా మరియు డియేపి 14.335 టన్నుల ఎరువులను వాటి ఖరీదు రూ 2,98,834.50 రూపాయల ఎరువులను సిజ్ చేసి 6%ూా% కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్, విజిలెన్స్ కానిస్టేబుల్స్ ప్రవీణ్, నాగార్జున విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రావణి పాల్గొన్నారు.



# బనకచర్ల సాక్షిగా రాయలసీమ సాగునీటి హక్కులపై

## దాడి ఏ విధంగా జరిగిందో ప్రత్యక్షంగా చూపిస్తూ అవగాహన కార్యక్రమం.

పల్లె వెలుగు నంద్యాల. బనకచర్ల సాక్షిగా రాయలసీమ సాగునీటి హక్కులపై దాడి ఏ విధంగా జరిగిందో ప్రత్యక్షంగా చూపిస్తూ రాయలసీమ ప్రజాసంఘాల ప్రతినిధులకు అవగాహన పెంచే కార్యక్రమాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రాయలసీమ ప్రజా సంఘాలు ప్రతినిధులు రాయలసీమలోని ఏ ప్రాజెక్టు ఆయకట్టుకు సక్రమంగా నీరు పారడం లేదని ఆవేదన వెలబుచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జా దశరథ రామి రెడ్డి మాట్లాడుతూ లక్షలాది ఎకరాలను శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి, %ంతీఎప్ఘ, ంతీఎప్ఘ%, గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ కాలువల, రిజర్వాయర్ల నిర్మాణానికి రాయలసీమ రైతాంగం తమ భూములు త్యాగం చేసినప్పటికీ, ప్రాజెక్టుల ద్వారా నేటికీ నీరు చేరకపోవడంతో త్యాగానికి ఫలితంగా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం రిజర్వాయర్ వరద ఉన్న 30 రోజుల్లో రోజుకు నాలుగు టి ఎం సీ ల చొప్పున 120 టిఎంసి ల క ృషా? జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు తీసుకునే రిజర్వాయర్లు ఉన్నప్పటికీ, ప్రధాన కాలువల్లో ఉన్న చిన్న చిన్న అడ్డంకులు తొలగించకపోవడం వల్ల 40 టిఎంసీ ల జలాలను కూడా తరలించలేని పరిస్థితి నేటికీ కొనసాగుతూనే ఉంది. . ఈ సంవత్సరం లాంటి అత్యధిక రోజులు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద వచ్చిన సందరరేలో కూడా 70 రోజుల్లో 90 టిఎంసీ ల నీటిని రాయలసీమ రిజర్వాయర్లకు తరలించినప్పటికీ, పంట కాలువలు లేకపోవడం వల్ల నిర్దేశి ఆయకట్టులో 40 శాతానికి కూడా నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది. రాయలసీమ నీటి హక్కులను గౌరవిస్తూ ఈ ప్రాజెక్టులకు 30 రోజుల్లో వరద జలాలను తరలించడానికి ప్రధాన కాలువలలో ఉన్న చిన్న అడ్డంకులు తొలగించడం, చివరి ఆకట్టుకు నీరు అందించడానికి పంట కాలవలను నిర్మాణం చేపట్టే అంశాలను ప్రభుత్వం విస్మరించిందని బొజ్జ ఆవేదన వ్యక్తపరిచారు. ఆ పని చేపట్టక పోగా రాయలసీమ హక్కుగా ఉన్న నీటిని, కుందూనదికి తరలించడానికి ఎస్సార్ బీసీ రెగ్యులేటర్ ద్వారా గోరకల్లు రిజర్వాయర్ కు నీటిని చేర్చే కాలువకు శాశ్వత అడ్డుకట్ట వేసి, ఆ కాలువ గట్టు తెంచి ఎస్కేప్ ఛానల్ కాలువకు మళ్లించడం రాయలసీమ సాగునీటి హక్కులపై దాడిగా ఆయన అభివరి?ంచారు. రాయలసీమ నీటి హక్కులను గౌరవించకుండా రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఇవ్వకుండా, క ృషా? జలాలను నెల్లూరు వైపు సముద్రానికి తీసుకుపోవడానికి చేపట్టబోతున్న కార్యక్రమాన్ని బొజ్జా దశరథం రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. రాయలసీమలోని ప్రతి ప్రాజెక్టుకు చివరి ఆయకట్టుకు నీరు ఇచ్చేంతవరకు, రాయలసీమ నుండి ఏ ప్రాంతానికి ప్రాజెక్టులను చేపట్టరాదని, రాయలసీమ హక్కులను గౌరవించడానికి రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో 80% నిధులను కేటాయించి వచ్చే రెండు సంవత్సరాల కాలంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని వినాశనం చేస్తూ కుందూనదిని కాలువగా మార్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలుపుదల చేసేలాగా, పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమానికి సిద్ధం కావాలని రాయలసీమ ప్రజా సంఘాలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సాధన సమితి నాయకులు గంగిరెడ్డి, రామకుమార్, భారతీయ కిసాన్ సంఘ నాయకులు సహదేవరెడ్డి, కర్నూలు జిల్లా సాధన సమితి నాయకులు శేషాద్రి రెడ్డి, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సామాజిక రాయలసీమ నాయకులు డాక్టర్ నాగన్న, రాయలసీమ విద్యావంతుల నాయకులు అరుణ్, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సమితి నాయకులు రామక ృషా?రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల నాయకులు రామాంజనేయులు, విరసం నాయకురాలు వరలక్ష్మి, బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎంసీ కొండారెడ్డి, కుందూ పోరాట సమితి నాయకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఎస్ ఆర్ బి సి కాల్వ బాధితుల ప్రతినిధులు మహానంది రెడ్డి, శ్రీనివాసులు , కుందూనది వరద బాధితుల ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర నాయుడు మహేశ్వర్ రెడ్డి నిట్టూరి సుధాకర్ రావు, శ్రీహరి, పట్నం రాముడు, బెక్కెం రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాన రహదారి పట్ల పాలకుల నిర్లక్ష్యం.

## ప్రాణాంతకంగా మారిన కృంగిన రహదారి.

శిరివెళ్ల :- పల్లె వెలుగు మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ప్రధాన రహదారి ఎస్సీ కాలనీ నుండి గ్రామంలోకి వచ్చే రహదారి కుంగి ప్రాణాంతకంగా దర్శనం ఇస్తున్నది. సుమారు మూడు నెలలుగా ఆటో ట్రాక్టర్ బస్సు లారీ వంటి వాహనాలు వెళ్లడానికి వీలు లేని విధంగా రహదారి కుంగి ప్రమాదకరంగా మారింది. నిత్యం రాకపోకలకు ఉపయోగపడే ప్రధానరహదారి మరమ్మత్తులు కాకపోవడం వల్ల ఎస్సీ కాలనీలోని ప్రజలు చిన్నపాటి అవసరం వచ్చిన రాయలసీమ ఎక్స్ప్రెస్ హైవేపై రావలసినపరిస్థితి ఎదురవు తున్నదని ఎక్స్ప్రెస్ హైవేలో ఎప్పుడు ఎలా ప్రమాదం సంభవిస్తుందోనని భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి కుంగిపోవడం వల్ల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాలన్నా ఇతర గ్రామాలకు పొలాలకు వెళ్లాలన్నా హైవే వైపు వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామపంచాయతీ అధికారులు గానీ పాలకులు గాని నాయకు లు గాని గత మూడు నెలలు గా స్పందించకపోవడం పట్ల రహదారి ఇబ్బందులు తలెత్తు తున్నాయని గ్రామస్తులు అన్నారు. యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలోకల్వర్టులు గాని రహదారులు గాని మరమ్మత్తులకు గురి అయితే వాటిని పరిష్కరించాల్సిన నాయకులు పాలకులు, కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం పుట్టినప్పటి నుండి ఉన్న రహదారిలో కల్వర్టు వద్ద రోడ్డు క ృంగిపోయి గుంతలు పడగా గ్రామంలో నివసిస్తూ గ్రామపంచాయతీకి పన్నులు చెల్లిస్తూ గ్రామ ప్రథమ పౌరున్ని ఓటు ద్వారా ఎన్నుకొ ని గ్రామ ప్రజల పరిష్కారానికి మౌలిక వసతుల కల్పనకు క ృషి చేస్తే గ్రామానికి సంబంధిం చిన ప్రధాన సమస్య పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబించడం తీవ్ర అన్యాయమని గ్రామ ప్రజలు పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు రైతులు మహిళలు వ ృద్ధులు ఎక్స్ప్రెస్ హైవే ద్వారా వెళ్లాలంటే ఒక్క నిమిషానికి 250 కి పైగా వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నా యని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీకి ఇటీవల విడుదలైన పలు గ్రాంట్లు నిధులు ఖర్చు చేసి ప్రధాన సమస్య అయినటువంటి కుంగిన రహదారిని మరమ్మ త్తులు చేసి రాకపోకలు పున రుద్ధరించాలని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు అధికారులకు, పాలకులకు విజ్ఞప్తి చేశారు.



# రాయచోటి గ్రామంలో చెత్త సేకరణపై అధికారుల అవగాహన కార్యక్రమం,,,,,,



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 16 నందవరం మండలం పరిధిలో గల రాయచోటి గ్రామంలో మంగళవారం చెత్తసేకరణపై ప్రభుత్వ అధికారులు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఈవోపీఆర్డి సందీప్ మాట్లాడుతూ.. తడి, పొడి చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించి, చెత్త సేకరణ చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతిరోజూ చెత్త బండి ద్వారా చెత్తను సేకరించే సౌకర్యం కల్పించామన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండాలంటే చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా పారిశుధ్య కార్మికులు వచ్చినప్పుడు చెత్తబండిలో వేయాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం నిత్యం క ృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరి శ్రీనాథ్ రెడ్డి, పారిశుధ్య కార్మికుడు ఇస్రాయిల్, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు



# రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 16, పల్లె వెలుగు జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తో కలిసి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భీమవరం మండలంలో గత సంవత్సరం 14 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించబడిందని, ఈ సంవత్సరం ఇప్పటికే 11 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మండలంలో అవసరం ఉన్న ప్రకారం 3, 4 రోజులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

ప్రభుత్వం అందిస్తున్న యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం ద ృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు.

వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# టీడీపీ మండల అధ్యక్ష పదవి పై నరవ క్లియర్ కట్ ...

### - వరుసగా రెండు సార్లు మండల అధ్యక్షుడిగా ఒకే వ్యక్తికి తగదు...

### - టీడీపీ లో సీనియర్ గా ఉన్న దిద్దికాటి మల్లికార్జున కు మండల అధ్యక్షుడిగా చేయాలని స్పష్టం...



( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం సెప్టెంబర్ 16 :- పెద్దకడబూరు మండలంలో చాలా రోజులుగా టిడిపి అధ్యక్ష పదవి పై త్రిముఖ పోటీ నడుస్తుంది. ఈ త్రిముఖ పోటీలో ప్రస్తుత మండల టీడీపీ అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న కుమారుడు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ సీనియర్ నాయకుడు దిద్దికాటి మల్లికార్జున, దశరథ రాముడు పేర్లు బయట ప్రజల నోటా బలంగానే వినిపిస్తున్నాయి. ఈ త్రిముఖ పోటీలో పెద్దకడుబూరు మండలం టీడీపీ అధ్యక్షుడిగా ఎవరి పేరు విలువడుతుందోనని టీడీపీ అధిష్టానం చెప్పే చివరి నిర?యం కొరకు మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే పెద్దకడబూరు మండలంలోని టిడిపి ముఖ్య నాయకుడు, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ పెద్దకడుబూరు మండలంలో వరుసగా రెండు సార్లు మండల అధ్యక్షుడిగా బసలదొడ్డి ఈరన్న కొనసాగుతున్నారని, పార్టీ సిద్ధాంతం ప్రకారం ఒకే వ్యక్తికి చాలా కాలం అధ్యక్ష పదలో కొనసాగడం తగదని ఆయన పేర్కొన్నారు. టిడిపి అధ్యక్షుడిగా దిద్దికాటి మల్లికార్జునను నియమిస్తే బాగుంటుందని తన అభిప్రాయం వెల్లడించారు. మండలంలో టీడీపీ పార్టీలో సీనియర్ గా ఉన్న దిద్దికాటి మల్లికార్జున ఈ పదవికి అర్హుడని ఆయన వెల్లడించారు. మండల అధ్యక్ష పదవిని కేటాయించడంలో మండల కేంద్రమైన పెద్దకడుబూరు ఉన్న దిద్దికాటి మల్లికార్జున పేరును టీడీపీ అధిష్టానం ద ృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం టిడిపి పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని స్పష్టం చేశారు. అధ్యక్ష పదవి ఎంపికపై ఎలాంటి సమస్యలు ఉన్న మండలంలోని టీడీపీ నాయకులమందరం కూర్చొని చర్చించుకుంటామన్నారు. టిడిపి పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక మెరకే మండల అధ్యక్ష పదవులు ఉంటాయని స్పష్టం చేశారు. పార్టీలో సీనియారిటీని బట్టి పదవులు వస్తాయని స్పష్టం చేశారు... ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ మీసేవ ఆంజనేయులు, కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న, టిడిపి నాయకులు మొత్రూ ఈరన్న, ఆశీర్వాదం మరియు తదితరులు పాల్గొన్నారు...

# విద్యా రంగ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 16, పల్లె వెలుగు విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గ ృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం ద ృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ,దసరా పండుగలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** బతుకమ్మ,దసరా పండుగలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఈ నెల 21వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు జరగనున్న బతుకమ్మ,దసరా సంబురాలపై రెవెన్యూ,పోలీస్,పంచాయతి రాజ్,విద్యుత్తు,ఇరిగేషన్,మండల ప్రత్యేక,అధికారులు,మున్సిపల్,తహసీల్దార్లు,ఎంపీడీఓలు,ఎంపి ఓలు, జిల్లా అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ,దసరా చాలా పెద్ద పండుగలని తెలిపారు.పూలను బతుకమ్మలుగా పేర్చి ఆట,పాటలతో ఘనంగా జరుపుతారని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.మహిళలు బతుకమ్మలు ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని,ఆయా ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు.బతుకమ్మ ఘాట్ల వద్ద విద్యుత్ సౌకర్యం,బారికేడ్లు,పోలీస్ బందోబస్తు,పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని తెలిపారు.ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు ముందుగానే బతుకమ్మ ఘాట్లు పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు.నిమజ్జనం చేసేందుకు లోతుగా వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.20 వ తేది వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.పండుగలు ప్రజల ఆచార సంప్రదాయాలకు ప్రతిబింబమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట మైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.చిన్నారులు, పెద్దలు అధికంగా పాల్గొనే ఈ పండుగల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.ముఖ్యంగా పరి శుభ్రత,తాగునీటి సరఫరా,విద్యుత్,రవాణా,భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు,తహసీల్దార్లు,ఎంపీడీఓలు,పోలీస్ అధికారులు స్థానిక స్థాయిలో పర్యవేక్షణ చేసి,సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కానారేన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, విద్యుత్తు ఎస్ ఈ మల్చూర్ నాయక్,ఇరిగేషన్ అధికారులు,మండల ప్రత్యేక అధికారులు,ఎంపిడివోలు,ఎంపీవోలు,సబ్ ఇన్స్పెక్టర్స్,గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న మంత్రి వివేక్ వెంకటస్వామి.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 16, పల్లె వెలుగు** చెన్నూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోటపల్లి మండలానికి చెందిన గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.ఈ సందరరేగా కార్యకర్తలు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల అవసరాలు, అభివ ృద్ధి పనుల పురోగతి వంటి అంశాలను మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. కార్యకర్తల ఆవేదనలను శ్రద్ధగా విన్న మంత్రి వివేక్ వెంకటస్వామి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో శక్తివంతమైన కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రజా పాలనలో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

## గోవుల సంరక్షణతో పర్యావరణ చైతన్యం సాధ్యం

### మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి

### వైష్ణవ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### విద్యార్థులకు మండల స్థాయి అవగాహన పోటీలు



**భూపాలపల్లి సెప్టెంబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** గోవుల సంరక్షణ ద్వారా భూసారం సంరక్షణ, కాలుష్య నియంత్రణతో పాటు పర్యావరణ చైతన్యం సాధ్యమవుతుందని మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి తెలిపారు. వైష?వ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణపురంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు 'గోవు %--% పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం' అనే అంశంపై మండల స్థాయి అవగాహన పోటీలలను జిల్లా గో ప్రముఖ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందరరేగా మండల గో ప్రముఖ్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గోవుల సాంస్క ృతిక, శాస్త్రీయ, పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో పర్యావరణ స్ప ృహను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. గణపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో స ృజనాత్మకత, శాస్త్రీయ ద ృక్పథాన్ని ప్రోత్సహిస్తాయని, గోవుల పట్ల గౌరవం, పర్యావరణ సంరక్షణ బాధ్యతను విద్యార్థులు గుర్తించేలా చేస్తాయని అన్నారు.సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి, వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గంజాయి నిర్మూలనకు భూపాలపల్లి ఎస్పీ ప్రత్యేక బ ృందాలు



**భూపాలపల్లి సెప్టెంబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ జిల్లాలో గంజాయి సహా నిషేధిత మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక ద ృష్టి సారించారు.ఇటీవల మాదకద్రవ్యాల వినియోగం,వ్యాపారం,సాగు విస్తరిస్తున్న పరిస్థితిని పరిగణలోకి తీసుకుని వాటిని అరికట్టేందుకు సమగ్ర వ్యూహరచనతో చర్యలు ప్రారంభించారు.ఈ క్రమంలో ప్రతి సర్కిల్ పరిధిలో ఒక్కో ప్రత్యేక బ ృందాన్ని, అదనంగా భూపాలపల్లి టౌన్ పరిధిలో మరొక బ ృందాన్ని ఏర్పాటు చేసి, మొత్తం ఐదు ప్రత్యేక బ ృందాలను నియమించారు. ఈ బ ృందాలు తమ పరిధిలో గంజాయి వినియోగం జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడం, సాగు జరుగుతున్న పొలాలను వెలికితీయడం, సరఫరా మార్గాలను అడ్డుకోవడం, వ్యాపార వలయాలను ఛేదించడం, అలాగే వినియోగదారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నాయి.ఈ సందరరేగా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సమాజానికి ప్రమాదకరం. ఇవి యువతను, కుటుంబాలను దారి తప్పించి సమాజ శాంతి, భద్రతలకు ముప్పు తెస్తాయి. వాటిని నిర్మూలించడం పోలీసుల ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం. ఇందులో ప్రజల సహకారం అత్యంత అవసరం. ఎవరైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చు. సమాచారం ఇచ్చే వారి గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది" అని స్పష్టం చేశారు.అలాగే, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విస్త ృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల స్థాయిలో ప్రత్యేక ప్రచారాలు నిర్వహించి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు వివరించడం ద్వారా యువతను వాటి బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు క ృషి చేయనున్నారని ఎస్పీ తెలిపారు.

## ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 16, పల్లె వెలుగు** మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ కి చెందిన శంకర్ గత కొన్ని రోజుల కిందట పక్షవాతం వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆయన టైలరింగ్ చేస్తూకుటుంబాన్ని పోషించుకునేవాడు అతనికి భార్య ఇద్దరు పిల్లలు కుమార్తె వికలాంగురాలు ఒక కుమారుడు ఉన్నారు. శంకర్ గత ఆరు నెలలు గా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా వారి కుటుంబం జీవన ఉపాధి కోల్పోవడంతో ఆ కుటుంబం పరిస్థితులు దయానికంగా మారాయి వారికి తినడానికి తిండి లేని పరిస్థితి ల్లో ఉన్నారని తెలుసుకోని వారికి ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు వారి కుటుంబానికి అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి, సిపతి రమేష్, వరద రాబర్ట్, తొగార్రి జోసఫ్,బుంగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వం మరిచిపోయింది: గౌటి రామక ృష్ణ

**అండగా ఉంటామని చెప్పడం తప్ప ఎక్కడ అండగా ఉన్నారో చూపించండి**

**ఆసుపత్రి పాలైన జర్నలిస్టులకు ఆసుపత్రి బిల్లు మొత్తం చెల్లించారా**

**ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా జర్నలిస్టులకు అందని మొత్తం సహాయం**

**జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఆదుకొనే దిక్కేలేదు**

**2సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ ఇవ్వలేదు, ఏంప్యానల్ చేయలేదు**

**అవార్డులు కాదు సమయానికి ఆర్థికంగా ఆదుకోండి చాలు**

**జర్నలిస్టులపై దాడులు చేసిన పట్టించుకోని పోలీసుల, ప్రజాప్రతినిధులు**

### జర్నలిస్టుల పై దాడి చేసిన వాళ్ళని రక్షిస్తున్న పోలీసులు, తిరిగి జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడుతున్నా వైనం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 16( పల్లె వెలుగు) :** హైదరాబాద్: జర్నలిస్టుల సమస్యలను తీర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామక ృష? పేర్కొన్నారు. సమాచారం శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు. చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం నుంచి వేచి చూస్తున్నాయని మరి వాటిని ఎందుకు ఎంప్యానెల్ చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే రేవంత్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని అందులో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండు సంవత్సరాలు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసి తిరిగి వాళ్లపైన తప్పుడు కేసులు పెడుతుంటే పోలీసులు దాడి చేసిన వాళ్లకే సహాయం అందిస్తూ రిపోర్టర్లను శత్రువులుగా చూస్తున్నారన్నారు. జీతభత్యాలు దేవుడెరుగు అది వచ్చింది లేదు పోయేది లేదు దానికోసం కాలక్షేపం తప్ప జర్నలిస్టులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస్తున్నారని అదే కాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజమసం అన్నారు. అధికారుల అవినీతిని, నిర్లక్ష్యాన్ని, బాధ్యతారాహిత్యాన్ని బయటకి తీయడం వల్లనే ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ విధానాలు ప్రజలలోకి వెళతాయని ఈ చిన్నపాటి విషయాన్ని కూడా ఎమ్మెల్యేల నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు మరిచిపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప వాళ్ల కోసం చేసింది శూన్యమన్నారు. మాటలు ఎన్నైనా చెప్పవచ్చుని వాటిని అమలుపరచడం చేసినప్పుడే చెప్పిన మాటలకు సార్థకత ఉంటుందన్నారు. జీవో ల ప్రకారం ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు కార్డులు ఇస్తే అదే అవార్డులు ఇచ్చినంత గొప్ప అని ఇక అవార్డులు ఇచ్చిన జర్నలిస్టులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తిస్థాయిలో బిల్లు చెల్లిస్తే అదే వాళ్లకు పెద్ద అవార్డు అని వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయని తెలిపారు. అనారోగ్యాల పాలవుతున్న జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తి మొత్తం చెల్లించి సంక్షేమం కోసం పాటు పడతామని చెబితే బాగుంటుందని ఈ సందరరేగా సమాచారం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి కి గౌటి రామక ృష? సూచించారు. ఇప్పటికైన రేవంత్ సర్కార్ స్పందించి జర్నలిస్టులపై మాటిమాటికి ప్రకటన చేయడం కాకుండా వాటిని అమలు చేయడం చేస్తే బాగుంటుందని కోరారు.

## భోజనాలు లేక ఇబ్బంది పడుతున్న ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు.

### సమ్మెలో కార్మికులు, విద్యార్థులే వంట చేసుకుంటున్న వైనం..

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్..



**భూపాలపల్లి సెప్టెంబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని క ృష? కాలనీలో ఉన్న ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కార్మికుల సమ్మె మూలంగా భోజనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా వారు సమ్మె చేస్తున్నారని, అయినా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సమ్మె చేస్తున్నందున పాఠశాల వార్డెన్ తాత్కాలిక కార్మికులను నియమించి వంట చేపించాల్సి ఉండగా, వార్డెన్ పట్టించుకోక పోవడం మూలంగా విద్యార్థులే వంటలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాల్సిఉండగా అప్పటి ప్రభుత్వం జీవో 3364 తీసుకువచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం అట్టి జీవో ను అమలు పరచాలని చూస్తుందని తద్వారా కార్మికుల వేతనాలు భారీగా తగ్గుతున్నాయని, వెంటనే అట్టి జీవో ను నిలిపి వేసి, యధావిధిగా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, సమ్మె పూర్తి అయ్యే వరకు తాత్కాలిక వంట కార్మికులను నియమించి విద్యార్థులకు సమయానికి భోజనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..ఈ సమావేశంలో ఏఐసిసి టియు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియేలు, యువైఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు..

## హాస్టల్ వర్కర్స్ కి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**కల్వకుర్తి సెప్టెంబర్ 16 పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తిలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సోమవారం సమ్మె చేయడం జరిగింది. వారి సమ్మెకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మద్దతు తెలియజేసింది. ఈ సమ్మెలో పి .డి .ఎస్. యు విద్యార్థి సంఘం నాయకులు సంతోష్ మాట్లాడుతూ హాస్టల్ వర్కర్స్ కి 8 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం చాలా దారుణం అన్నారు. పెండింగ్ లో వున్న వేతనాలు వెంటనే చెల్లించి , టైం స్కేల్ ఇవ్వాలని వర్కర్లని పర్మినెంట్ చేయాలని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత ఉధ ృతంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.




## సమస్యల వలయంలో ప్రయాణ ప్రాంగణం




**వెల్దండ సెప్టెంబర్ 16 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్లండ మండల కేంద్రములో హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై వున్న వెల్దండ బస్టాండ్ ను 1999 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ఉండడంతో సమస్య నెలకొంది. బస్టాండులో జిరాక్స్ సెంటర్, టీ దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఆర్టీసీకి ఆదాయం వస్తున్నా మహిళల మరుగుదొడ్లు శిథిలావస్తమైన పట్టించుకోకపోవడం వల్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు కానీ ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా లేవు. పట్టించుకునే వారు లేకపోవడంతో వాహన చోదకులు తమ వాహనాలను ఇక్కడే దర్జాగా నిలిపి వెలుతున్నారు .ఇది ప్రయాణికులకు అసౌకర్యంగా మారింది. ఇక్కడ సదుపాయాలు లేకపోవడంతో ప్రయాణం ప్రయాస గానే మిగులుతుంది. ముఖ్యంగా మరుగుదొడ్ల విషయంలో మహిళా ప్రయాణికుల బాధ వర?నాతీతం. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్ల దగ్గర పిచ్చి మొక్కలతో కూరుకు పోయిఉన్నది.అధికారులు స్పందించి మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడోత్సవాలు






**సెప్టెంబర్ 16 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రములో ని మోడల్ స్కూల్ లో ఘనంగా ప్రారంభించారు.కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ మొదలగు ఈ క్రీడలలో దాదాపు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడలను మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ ప్రారంభించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ లు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చంద్రుడు మాట్లాడుతూ ఈ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేయబడతారని విద్యార్థులలో దాగి వున్న క్రీడా శక్తిని వెలికి తీయడానికే ఎస్.జి.ఎఫ్.క్రీడలు నిర్వహించామని తెలిపారు. అనంతరం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరకంగా ద ృఢంగా ఉండటానికి చాలా అవసరం అని తెలిపారు. స్కూల్ కి కావాల్సిన ఇతర క్రీడా సామాగ్రిని అందించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ.సత్యపాల్ రెడ్డి, మండల నోడల్ అధికారి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రవీందర్, మిగతా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో పసుపు పోషకుల మీద బెదిరింపులకు దిగుతున్న పశుసంవర్ధక శాఖ అధికారి

**కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 16 పల్లె వెలుగు** కలెక్టర్ కార్యాలయంలో పశుపోషకుల మీద బెదిరింపులకు దిగుతున్న అధికారి. సోమవారం నాడు బి. లక్ష్మీదేవి పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఆవుకు పశుసంవర్ధక శాఖ అధికారులు నాసిరకమైన సేమన్ వేసిన విషయం గురించి కలెక్టర్ గారి కార్యాలయానికి పశుపోషకులు రావడం జరిగింది పశుపషకులు అక్కడ ఉన్న అధికారులకు ఫిర్యాదు పత్రాన్ని అందజేయడం జరిగింది అక్కడ ఉన్న అధికారి జెడి గారిని పిలవడం జరిగినది కానీ ఆ అధికారి అప్పుడు అందుబాటులో లేకపోవడం వల్ల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ అయినా బాబు నాయక్ ఆ ఫిర్యాదును తీసుకొని మా దగ్గరికి వచ్చి ఈ కేసు ఇంతకుముందే క్లోజ్ చేసాం కదా నీకేం పని లేదా పదేపదే మమ్మల్ని విసిగిస్తున్నారు అంతేకాకుండా ఇటువంటి కంప్లైంట్ ఇచ్చిన వ్యక్తుల మీద వ్యక్తుల మీద విశాఖపట్నంలో కేసులు పెట్టడం జరిగింది ఈ విషయం మీకు తెలియదా మీ మీద కూడా ఇటువంటి కేసులో పెడతాము మా ఇష్టం వచ్చిన సేమన్ వేస్తాము అది మా అధికారుల ఇష్టం అని బెదిరించిన తర్వాత నేను నాతో పాటు ఉన్న పశు పోషక సంఘం సభ్యులు అందరము బయటికి వెళ్లిన తర్వాత ఆ అధికారి తిరిగి మమ్మల్ని లోపలికి రమ్మని పిలిచినారు వచ్చిన తర్వాత ఆ అధికారి నాతో పాటు వినతి పత్రం ఇస్తున్నట్లు ఒక ఫోటో తీయించుకొని మీ అంతు తేలుస్తాను ఈ ఫోటో ఎందుకంటే మీ లోకల్ ఏరియాలో ఉన్న మా వాళ్లకు చెప్పి మీ అంతు చూస్తాను అని బెదిరించడం జరిగింది అంతేకాకుండా సంఘం యొక్క లెటర్ ప్యాడ్ ఈ ఫిర్యాదుకి జతపరచండి ఈ కేసుకు బలం చేకూరుతుంది అని మమ్మల్ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రేరేపించడమే కాక మీ సంగం ఎప్పుడు రిజిస్టర్ చేయించారు అని బెదిరింపు దోరణిలో మాట్లాడినాడు నాకు ఈ ఫిర్యాదు పరిష్కార మార్గం ఎక్కడ దొరుకుతుంది అంతు పట్టడం లేదని పసు పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు యూరియా వాడకం పైన అవగాహన సదస్సు

**ముద్దనూరు సెప్టెంబర్ 16 పల్లె వెలుగు** ప్రతి రైతు అవసరము మేరకే,సిపారస్ చేసిన మేరకే యూరియాను వాడుకోవాలి అని తెలిపిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి. ముద్దనూరు మండలంలోని యామ వరం మరియు చింతకుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి అన్నారు.అలాగే రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు. అనవసరంగా యూరియా వాడితే పంట ఏపుగా పెరిగి దోమ పోటుకు గురి అవుతుంది తదుపరి పంట దెబ్బతిని దిగుబడులపైన ప్రభావం చూపుతోంది అన్నారు. యూరియా అతిగా వాడకం వల్ల భూమి కూడా కాలుష్యం అయిపోతుంది అన్నారు.అలాగే దిగుబడులు పైన కూడా నష్ట ప్రభావం చూపుతుంది అన్నారు.ప్రతి పంటకు యూరియా ను శాస్త్రవేత్తలు సూచించిన పరిమాణం మేరకే వాడుకోవాలి అన్నారు.రైతులకు జిప్సం అందుబాటులో ఉంది అన్నారు.కావలసిన రైతులు తిమ్మాపురం, ముద్దనూరు రైతు సేవా కేంద్రాల్లో ఉన్న సిబ్బందిని సంప్రదించాలి అన్నారు.వరి పంట సాగు చేసే రైతులు నారును కొనలు తుంచి నాటుకున్నట్లైయితే పురుగు ఉద ృతి నుండి కాపాడుకోవచ్చును అన్నారు.కాలి బాటలు తీసుకుంటే గాలి వెలుతురు బాగా తగిలి దుబ్బు బాగా చేస్తుంది అన్నారు.చీడ పీడల బారి నుండి పంటను రక్షించుకోవచ్చును అన్నారు.తదుపరి గ్రామంలో సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించి దిగుబడులు గురించి అడిగి తెలుసుకున్నారు రైతులు ఎరువులు,విత్తనాలు,పురుగు మందులు కొన్నప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వి ఏ ఏ సి.సుధాకర్,మరియు గ్రామ రైతులు ,గ్రామ నౌకర్లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కృష్ణ జయంతి ఉట్ల పండుగ వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టంబర్ 16,పల్లె వెలుగు** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో శ్రీ కృష్ణ జయంతి ఉట్ల పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం శ్రీ ప్రహ్లాదవరద స్వామి వారిని, శ్రీ దేవి భూదేవి అమ్మవార్లను, నవనీత క ృష? స్వామి వారిని తిరుమాడ వీధులలో ఊరేగించారు. అనంతరం ఆలయంలో ఉట్టి కొట్టడమును వేడుకగా నిర్వహించారు. భక్తులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన వక్ఫ్ భూమిపై విచారణ



**బనగానపల్లె సెప్టెంబర్16** బనగానపల్లె పట్టణము పెండేకంటి నగర్ సమీపంలో ఎస్ ఆర్ బి సి కాల్వ కింద ఉన్నటువంటి సర్వే నంబర్ 132/2,143/3,132/2%దీ% ఉన్న 75 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని ఒక పత్రికలో వచ్చిన కథనంపై మంగళవారం తాసిల్దారు నారాయణ రెడ్డి,వక్ౌబోర్డు ఇన్స్పెక్టర్ మున్నా మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఒక పత్రికలో వచ్చిన భూమి వివా దంపై విచారణ చేపట్టామని ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. వక్ౌ బోర్డు ఇన్స్పెక్టర్ మున్నా మాట్లాడుతూ గతంలో ఒక్కవక్ౌ బోర్డ్ కు సంబంధించిన భూమి ఆక్రమణకు గురైన టువంటి విషయం వాస్తవమేనని ఈ విషయంపై స్థానిక మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచన మేరకు ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన కరెంటు తిమింగలం..!

### 2కోట్ల నగదు, కోట్ల విలువైన ప్లాట్లు ఏసీబీకి దొరికిన విద్యుత్‌శాఖ ఏడీఈ

### విద్యుత్‌శాఖ ఏడీఈ అంబేడ్కర్ ఇళ్లలో కొనసాగుతున్న ఏసీబీ తనిఖీలు...



**హైదరాబాద్ న్యూస్ టుడే :( పల్లె వెలుగు** అంబేద్కర్ ఇళ్లు, ఆయన బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలుమణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్ సహా 15 చోట్ల ఏసీబీ సోదాలు చేశారు. అవినీతి నిరోధక శాఖ వలకు మంగళవారం భారీ తిమింగళం చిక్కింది. తెలంగాణ విద్యుత్ శాఖలో ఏడీఈ అంబేద్కర్ బంధువు సతీష్ నివాసంలో ఇంట్లో ఏసీబీ అధికారులు రూ.2 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏడీఈగా పనిచేస్తున్న అంబేద్కర్ పై ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. అంబేద్కర్ కొండాపూర్‌లోని మేఘన లేక్ వ్యూ అపార్ట్‌మెంట్‌లోని మూడో అంతస్తులో ఉంటున్నాడు. ఈయనపై అనేక అవినీతి ఆరోపణలున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. తమకు అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన ఏసీబీ కేసు నమోదు చేసి సోదాలు చేపట్టింది.వందల కోట్లు కూడబెట్టారని ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేయగా ఏడీఈ అంబేద్కర్ భారీగానే వందల కోట్ల ఆస్తులు కూడగట్టినట్లు ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఇబ్రహీంబాగ్ ఏడీఈగా పనిచేస్తున్న అంబేద్కర్ నివాసంలో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా అవినీతి, ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై ఈ సోదాలు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాల్లోని ఆయన బంధువులు,కుటుంబసభ్యులు, స్నేహితుల నివాసాల్లో మొత్తం 12 చోట్ల సోదాలుకొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

**గచ్చిబౌలిలో ఖరీదైన భవనం,** ఇప్పటివరకు హైదరాబాద్లో 3 ప్లాట్లు, గచ్చిబౌలిలో ఖరీదైన భవనం, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్ శివారులో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం (ఫార్మ్హౌస్) గుర్తించినట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. **రాత్రి వరకూ సోదాలు:** ఈ సోదాల్లో మరిన్ని ఆస్తులకు సంబంధించిన వివరాలు బయటపడే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు చెప్పారు. ఏసీబీ అంబేద్కర్ ఇళ్లు, ఆయన బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్లలో ముమ్మరంగా సోదాలు చేస్తోంది. ఈరోజు రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. అయితే విద్యుత్ శాఖలో అవినీతి అధికారి వ్యవహారం బట్టబయలు కావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిసిన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ తెలిపింది.

# వీర తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు – కమ్యూనిస్టులే.



### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాజు

**కేసముద్రం, సెప్టెంబర్ 16 పల్లె వెలుగు** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని, ఆ స్ఫూర్తితో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట మహోత్సవాల సందర్భంగా కేసముద్రం మండల సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభకు చాగంటి కిషన్ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజు మాట్లాడుతూ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ వైఖరిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రాత్మికమైనదే కాక, భవిష్యత్తు ఉద్యమాలకు మార్గ దర్శకమైనదని, ఈ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని, వారి పోరాట వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. నిజాం పాలనలో భూస్వాములకు, పెత్తందార్లకు వెట్టి చేస్తూ, దుర్భర జీవితాలు గడుపుతున్న పేద ప్రజలను ఐక్యంచేసి భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, రజాకార్లకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని, జాగిర్దారుల, భూస్వాముల అధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి, వేలాది గ్రామాలలో వెట్టిచాకిరీ నుండి ప్రజలకు విముక్తి కలిగించిన చరిత్ర కమ్యూనిస్టులకు, ఎర్ర జెండాకు ఉందని గుర్తుచేశారు. అలాంటి మహాత్తరమైన ప్రజా పోరాటంతో ఎలాంటి సంబంధం కాని, ఆనవాళ్లు కూడ లేని బిజెపి, హిందూ ముస్లిం మత పోరాటంగా చిత్రికరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. పీడిత ప్రజలను ఐక్యంచేసి, బాంచెన్ దొర నీ కాల్మొక్త అన్న మట్టి మనుషులను చైతన్యం చేసి బానిసత్వ విముక్తి కై వారిచేత బందూకులు పట్టించి సాయుధ పోరుకు సన్నద్దులను చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. అలాంటి సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ (సిపిఐ యం) ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై మరిన్ని పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, బొబ్బల యాకూబు రెడ్డి, నీరుటి జలంధర్, జల్లే జయరాజు, జాటోత్ వెంకన్న, సోమారపు ఎల్లయ్య, కదిరే రాజు, ముద్రకుల సారయ్య, తులసి మొగ్గ శేఖర్, చిక్కుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం

### ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి

### నాగర్ కర్నూల్‌లో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 16( పల్లె వెలుగు )** : వాసవి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు 55వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఘన సన్మానంఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహణ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,డైరెక్టర్లు మహేష్, ఉజ్వల్ పాల్గొనడం. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది శివకుమార్,సాయి బాలాజీ,సిండికేట్ నిర్వాహకులు హకీం రాజేష్ కమిటీ నిర్వాహకులు చంద్రశేఖర్,చందు రాజయ్య, కిరణ్, బాదం రమేష్, శ్రీనివాసులు.. ఆర్యవైశ్య రూరల్ అధ్యక్షులు గంధం ప్రసాద్,మాజీ ఎంపీపీ కోటయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

### -రాష్ట్ర అధికార ప్రతినిధి సోలానికి శ్రీనివాస్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 16( పల్లె వెలుగు )** : అమ్రాబాద్ మండల కేంద్రంలో అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గారి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రేపు అచ్చంపేటలో మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు గారురాష్ట్ర పార్టీ ఆఫీసులో బిజెపిలో చేరిన తర్వాత అచ్చంపేట నల్లమల్ల గడ్డపై తొలిసారి రేపు అనగా17 వ తేదీ రోజు నాడు అడుగుపెడుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అభిమానులు జాతీయ భావజాలం కలిగిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వారికి స్వాగతం పలకాలని రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అవినీతి పాలను అంతం అందించడం కోసం ప్రజల పక్షాన పోరాటము చేసి రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ గారికి అచ్చంపేట ఎమ్మెల్యేని గెలిపించి కానుక ఇవ్వాలని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు గారు అమ్రాబాద్ ఎలక్షన్ ఇంచార్జి బల్మూరు జానకి గారు బిజెపి జిల్లా కార్యదర్శి వరికుప్పల అంజి గారు బిజెపి జిల్లా నాయకులు గోలి రాజుగారు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామోజీ గారు నోముల చంద్రయ్య గౌడ్ గారు నోముల శంకర్ గౌడ్ గారు రాములు రామక ృష? అశోక్ బాలక ృష? ప్రసాద్ రామచంద్రయ్య లక్ష్మీనారాయణ శంకర్ డీజే రాజు శరత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సలహాదారును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 16, పల్లె వెలుగు:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల పరిధిలో గల సింగరేణి అతిథి గ ృహంలో బస చేసిన ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, నస్పూర్ మండల తహసిల్దార్ సంతోష్ లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్నీ మల్కాజ్గిరి ప్రభుత్వ భూమిలోనే నిర్మించాలి.

### మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలింపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి.



**మల్కాజిగిరి పల్లె వెలుగు** నేరేడ్ మెట్ నివాసితులందరు కల్సికట్టుగా జిల్లా కల్లెక్టర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కమీషనర్ అండ్ ఐ జి స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్, జిల్లా రిజిస్ట్రార్ (స్టాంప్స్ అండ్ రెజిస్ట్రేషన్స్) శాఖ, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా మరియు మల్కాజ్గిరి సబ్ రిజిస్ట్రార్కి వినతిపత్రం ఇస్తూ వారందరికీ తెలియజేయుజేశినది ఏమనగా మల్కాజ్గిరి మండల పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 278లో ఉన్న మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో బోడుప్పల్ కీ తరలించాలన్నా నిర?యాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పై అధికారులు వెంటనే వెనక్కు తీసుకోవాలని అదేవిదంగ మల్కాజ్గిరి కేంద్రంలో జిల్లా పేరు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, జిల్లా కీ కేంద్ర బిందువు మల్కాజ్గిరి, మరోముఖ్య విషయం ఏమనగా మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రక్కనే ప్రభుత్వ భూమి సర్వే నంబర్:278లో దాదాపు రెండు ఎకరాల కాళీ స్థలం ఎన్నో ఏండ్ల నుంచి నిరూపయోగ్యంగా ఉన్నదాంట్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు కేంద్రం అయిన మల్కాజ్గిరిలోనే జిల్లా సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించగలరని మనవి చేస్తున్నారు. పాల్గొన్న వారు : పూలపల్లి సుందర్ యాదవ్, పొనగంటి హరి, కుట్టి శ్రీనివాస్ యాదవ్, బులెట్ శ్రీనివాస్, సాయి నరేశ్, సానాది శంకర్, చేకొండ నరేష్ బాబు, ప్రశాంత్, సొల్ల శ్రీనివాస్, ఐలయ్య, వడ్డీ రాకేష్ తదితరులు.

## కల్వల ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ హిందీ భాష దినోత్సవం నిర్వహణ.



**కేసముద్రం, సెప్టెంబర్ 16(పల్లె వెలుగు** కల్వల ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు ఎండి. జుబేర్ అలీ, కె.పార్వతి లు విద్యార్థిని, విద్యార్థులకు హిందీలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 14 హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని తెలిపారు. 1949 సెప్టెంబర్ 14న హిందీని భారత రాజ్యాంగంలో రాజభాషగా ఆమోదించిన రోజని పేర్కొన్నారు. జాతీయ భాష హిందీని నేర్చుకోవడం వల్ల దేశంలోని అనేక ప్రాంతాలలో ఉద్యోగాల్లో స్థిరపడవచ్చని, ఉపాధి రంగాలలో భాషాపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ ఏకాంబరం, బి సత్యనారాయణ, టి సదానందం, వి నాగేందర్, ఆర్ బిక్షపతి, ఎం. యాకాంబరం, వి.రాజేంద్ర చారి, బి.బాల షో రెడ్డి, ఎం శ్రీనివాస్, వి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి నాగరాజు, ఏ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తీర్చండి.

### మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి



**మల్కాజిగిరి పల్లె వెలుగు 16:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. జలమండలి ప్రధాన కార్యాలయం, ఖైరతాబాద్ లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, మల్కాజ్గిరి నియోజకవర్గంలోని త్రాగునీరు మరియు డ్రైనేజీ సంబంధిత సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై త్వరితగతిన ఆమోదం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . పలు ప్రధాన అంశాలను ఎం. డి కి సమస్యలు వివరించారు. గౌతమ్ నగర్ డివిజన్లో 5 ఎం.ఎల్.డి వాటర్ రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలని , మల్కాజ్గిరి మరియు సికింద్రాబాద్ జోన్లలో సిఏఎన్ నెంబర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని,మచ్చబొల్లారం డివిజన్లోని ఏడు కాలనీల ట్రంక్ మెయిన్ సమస్యను పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కౌకూర్ జనప్రియ ఆర్కేడ్ ప్రాంతంలో త్రాగునీటి బిల్లుల సమస్య పరిష్కారానికి ఒప్పందం ప్రకారం చర్యలు తీసుకోవడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడి తండ్రి మృతి పరామర్శించిన కాటసాని

**బనగానపల్లె సెప్టెంబర్ 16 పల్లె వెలుగు** బనగానపల్లె పట్టణం మంగళవారం పేట కు చెందిన వైయస్సార్ పార్టీ నాయకుడు సూర కిషోర్ కుమార్ తండ్రి విశ్రాంత అధికారి సూర రామసుబ్బయ్య (వయసు 78 సంవత్సరాలు) మంగళవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి గృహానికి చేరుకొని మృతదేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఆయన వెంట అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ తో పోషణ అభియాన్ కన్వర్జెన్స్ సమావేశం



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 ( పల్లె వెలుగు** ఎనిమిదో రాష్ట్రీయ పోషణ్ నెల రోజుల కార్యక్రమాలపై (సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 16 వరకు) జిల్లాలోని సిడిపిఓలు, పోషణ్ అభియాన్ సిబ్బంది, మెడికల్ అండ్ హెల్త్, పంచాయతీరాజ్ మరియు విద్యాశాఖ వారితో తో కలిపి పోషణ అభియాన్ కన్వర్జెన్స్ మీటింగ్ కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించడం జరిగింది. నెలవారి కార్యక్రమాల్లో రోజువారీగా నిర్వహించిన కార్యక్రమాలను రివ్యూ చేస్తూ అన్ని శాఖలకు కోఆర్డినేషన్తో నెలవారి కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు.

**జిల్లా కలెక్టర్ చర్చించిన ముఖ్య అంశాలు:** ప్రతి గ్రామంలో పోషణ అవగాహన ర్యాలీలు, పోషణ వాణిజ్య ప్రదర్శనలు (న్యూట్రిషన్ ఎక్సహిభిషన్స్) నిర్వహించాలి.

అంగన్వాడీ కేంద్రాల్లో "పోషణ్ ర్యాలీలు", ఆరోగ్య పరీక్షలు, బిఎం ఐ పరీక్షలు నిర్వహించాలి.గర్భిణులకు మరియు చిన్నారులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయాలి.స్థానిక విద్యార్థులు, మహిళా సంఘాలు, సర్వే సభ్యుల ద్వారా ప్రజల్లో పోషణపై అవగాహన కల్పించాలి.ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లిపోషకాహారానికి సంబంధించిన సలహాలు అందించాలి.

**విశేష కార్యక్రమాలు:** ఈ నెలంతా పోషణ గురువులు, అంగన్వాడీ కార్యకర్తలతో కలసి వివిధ కార్యక్రమాలు ు తల్లి సమావేశాలు, వంటల పోటీలు, పోషకాహార ప్రదర్శనలు, పాలు–పండ్లు పంపిణీ మొదలైనవి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు, జిల్లా సంక్షేమ అధికారి మరియు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో లు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి :: జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 ( పల్లె వెలుగు** ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. సెప్టెంబర్ 17 తేదీ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరగనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్17 వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణం లో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని , గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిషరించాలని సూచించారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకలు-2025 సందర్భంగా జరుగనున్న కార్యక్రమాల వివరాలు:ఉదయం 9.45 నిమిషాలకు కలెక్టర్ కార్యాలయానికి జిల్లా ఎస్పి చేరుకుంటారు. ఉదయం 9.50 నిమిషాలకు కార్యాలయానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్చేరుకుంటారు.ఉదయం 9.55 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు. ఉదయం 10.00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 10.05 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గౌరవ వందనంస్వీకరిస్తారు.ఉదయం10.10 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రజా పాలన దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. అని కలెక్టర్ అన్నారుఈ వేడుకలకు అధికారులు , ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు



## అది విష్ణుమూర్తి విగ్రహం కాదు, శనీశ్వరుడిది: భూమనపై భానుప్రకాశ్ రెడ్డి ఫైర్

టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ పాలకమండలి సభ్యులు తీవ్రంగా స్పందించారు. అలిపిరి వద్ద నిర్లక్ష్యంగా పడేశారని చెబుతున్న విగ్రహం శ్రీ మహావిష?వుది కాదని, అది శనీశ్వరుడి విగ్రహమని వారు స్పష్టం చేశారు. టీటీడీ ప్రతిష'ను దెబ్బతీసేందుకే భూమన పథకం ప్రకారం అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. అలిపిరి వద్ద ఉన్న శిల్పకళా క్వార్టర్స్కు, టీటీడీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. "బెంగళూరుకు చెందిన ఓ భక్తుడు అక్కడి శిల్పులకు శనీశ్వరుడి విగ్రహం కోసం ఆర్డర్ ఇచ్చారు. కానీ, తర్వాత దానిని తీసుకువెళ్లలేదు. ఆ విగ్రహాన్ని చూపించి భూమన అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆయనకు శనీశ్వరుడి విగ్రహానికి, మహావిష?వు విగ్రహానికి కూడా తేడా తెలియకపోవడం విచారకరం" అని ఎద్దేవా చేశారు. ఈ తప్పుడు ప్రచారానికి గాను కరుణాకర్ రెడ్డి భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరో సభ్యుడు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కూడా భూమనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకర్ రెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా విభాగం కూడా టీటీడీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "టీటీడీపై నిరాధారమైన వార్తలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు

## మూలమలుపుల వద్ద చెట్ల పొదల తొలగింపు.



**కేసముద్రం, సెప్టెంబర్ 16(పల్లె వెలుగు** తాళ్ళపూస పల్లి నుండి కల్వల గ్రామం మధ్య గల రహదారి మూలమలుపుల వద్ద ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న చెట్ల పొదలను, చెట్ల కొమ్మలను మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. కేసముద్రం నుంచి కల్వల మీదు గా మహబూబాబాద్ వెళ్ళే రోడ్డు కు అనేక మూల మలుపులు ఉన్నాయని, ఇటీవల వర్షాలకు ఏపుగా పెరిగి ప్రయాణీకులకు ఇబ్బం దులు కలగకుండా ముళ్ళపొదలను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు తొలగించినట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు. సిఐతో పాటు ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీ సమస్యను తీర్చాలంటూ అధికారులకు



## మొరపెట్టుకుంటున్న కాలనీవాసులు..

**మల్కాజిగిరి పల్లె వెలుగు 16 :** సోమవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో , గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ చిన్మయ మార్గ్ లేన్ కాలనీవాసులు పాల్గొని తమ కాలనీ లోని వర్షపు నీరు, మురుగు నీరు వల్ల తమ జీవితాలు అస్తవ్యస్తమవుతున్నాయని, వర్షం పడ్డప్పుడల్లా మురుకి నీళ్లు తమ ఇంట్లోకి చేరి, ఇంట్లో నుండి బయటకు, బయట వాళ్ళు ఇంట్లోకి రాలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఎన్నో సంవత్సరాలుగా తమ సమస్యను ఎవరు పట్టించుకోవట్లేదని, తమ కాలనీలో రోడ్డు విస్తరణ చేసి , పెద్ద బాక్స్ డ్రైనేజ్ నిర్మిస్తే తప్ప తమ కాలనీకి పరిష్కారం దక్కదని ఉప కమిషనర్ జకియా సుల్తానా కు తమ సమస్యను మొరపెట్టుకొని తమ కాలనీకి స్వయంగా వచ్చి పరిశీలించాలని వినతిపత్రం ఇవ్వడంతో మంగళవారం ఉప కమీషనర్ జకియా సుల్తానా, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ జిహెచ్ఎంసి శాఖకు చెందిన అధికారులతో స్వయంగా చిన్మయ మార్గ్ లేన్ సందర్శించి అక్కడ పరిస్థితులను క్షుణ?ంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు తమ కాలనీ లోని సమస్యలను అధికారులకు వివరిస్తూ వర్షం పడిందంటే తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని బ్రతకాల్సి వస్తుందని, వృద్ధులు, చిన్నపిల్లలు రోగాల బారిన పడుతున్నారని, తమకు పరిష్కారం చూపి తమ సమస్యను తీర్చాలంటూ కాలనీవాసులు, అధికారుల కాళ్ళ మొక్కి ప్రాధేయపడ్డ తమకు ఎటువంటి భరోసా ఇవ్వకుండా నామమాత్రాన కాలనీ పరిశీలించి అధికారులు వెళ్లిపోయారని కాలనీవాసులు ఆవేదం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీలోనే మహిళలు శోభ, కొమరమ్మ మాట్లాడుతూ తమ సమస్యను స్థానిక నాయకులు, స్థానిక జిహెచ్ఎంసి అధికారులు పరిష్కారం చూపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి మల్కాజ్గిరి అధికారులు తమ పట్ల వ్యవహరిస్తున్న తీరుని ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా తమ సమస్యను అర్థం చేసుకొని అధికారులు న్యాయబద్ధంగా కాలనీలో సమస్యలను క్షుణ?ంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు సత్యనారాయణ , కొమరమ్మ , జంగాల శ్రీరామ్ యాదవ్, శోభ, అఖిల్, సూరి, కవిత, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర సంరక్షణకు మొక్కలు పెంచాలి.



**కేసముద్రం, సెప్టెంబర్ 16 పల్లె వెలుగు :** ప్రపంచ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలోని విద్యార్థుల చేత %ూ%3 ఆకారంలో ఓజోన్ పొర విశిష్టతను తెలియజేసే చిత్రాన్ని, విద్యార్థుల చేత గొడుగు లాగా సంరక్షణగ సూచించే విధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బండారు నరేందర్ మాట్లాడుతూ ఓజోన్ ఒక గొడుగు లాగా అందరం కలిసికట్టుగా సంరక్షించాలని, కాలుష్యాన్ని నివారించి, మొక్కలను పెంచడం ద్వారానే మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు.

## అంగన్వాడీలపై లాఠీచార్జీ ఖండన

### తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా కార్యదర్శి బి.శోభారాణి 25న చలో సెక్రటేరియట్ విజయవంతం చేయాలని పిలుపు..

**ఉప్పల్ పల్లె వెలుగు 16:** నూతన విద్యా విధానం (ఎస్ఈపీ-2020)ని రాష్ట్రంలో అమలు చేయొద్దనీ, అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు చేపట్టిన నిరసనలపై పోలీసులు లాఠీచార్జీ చేసి, అరెస్టులు చేయడాన్ని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %ఉ% హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం మల్లాపూర్ బీఆర్ అంబేద్కర్ భవన్ ముందు అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.శోభారాణి మాట్లాడుతూ, కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మి పై పోలీసులు లాఠీచార్జీ చేయడం తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం (ఎస్ఈపీ-2020) వల్ల ఐసీడీఎస్ తో పాటు విద్యా వ్యవస్థకు ప్రమాదకరమని, దీనిని అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం పూనుకోవడం ఆందోళనకరమని విమర్శించారు. దీని వల్ల పేద ప్రజలతో పాటు అంగన్వాడీ వర్కర్లకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతోపాటు పని భారం తగ్గించాలని, నూతన విద్యా విధానం



# పారిశుద్ధ కార్మికుడు మహేష్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థికసాయం..





**- మైదం మహేష్ కుటుంబానికి 5,50,000/- రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసిన**
**- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు.**
**- మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనే.**
**- ప్రతి నెల ఒకటో తారీఖునా జీతాలు ఇస్తామని పొంకనాలు కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం..**
**- నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడం తో మనోవేదనతో కార్మికులు ఆత్మహత్యలు**

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 ( పల్లె వెలుగు )**ములుగు మండలంలోని మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికునికి ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, మంగళవారం రోజున మైదం మహేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పోస్టల్ బాండ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే ఆరోపించారు. ఐదు నెలల నుండి వేతనం అందడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు మైదం మహేష్ అధికారులను కోరినా కూడా జీవితం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఈ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణ పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం అని అన్నారు. మంచినీళ్లు అనుకోని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోని సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఇంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కార్ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యాలు కప్పుపుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. పారిశుద్ధ కార్మికునికి గత ఆరు నెలల వేతనం అందడం లేదని కూతురు వైద్యం చేయడానికి చేతులు చెల్లి గవ్వలేదని కుటుంబ పోషణ భారంగా మారింది మనోవేదనకు గురై పురుగుల మందు తాగి మైదం మహేష్ ఆత్మహత్య చేసుకోవడం తో ముగ్గురు ఆడపిల్లలు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉందని ఆవేదనతో తెలిపారు. చనిపోయిన మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేసి ఆ మొత్తం వచ్చిన విరాళాలను 101116/- వారి కుటుంబానికి అందజేశామని నాగజ్యోతి అన్నారు.కేవలం ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా సపాయి కార్మికులకు కూడా ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఉందని ఆమె ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మైదం మహేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరిమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 5,50,000/- రూపాయలు అందజేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, పాల్లెపు శీనువాస్, లింగాల రమణారెడ్డి, లకావత్ నరసింహ నాయక్, కుదుముల లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్ రుద్రమదేవి, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి,సినియర్ నాయకులు పోమా నాయక్, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్, ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ములుగు మండలం ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, బైకాని సాగర్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ చంద కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు దేవినేని స్వామి రావు, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, మసిపెద్ది సత్యనారాయణ రావు, జాటోత్ లాలు, జన్నారపు శీను,

అనుముల సురేష్, డైరెక్టర్ వేల్పురి సత్యం, మాదం సాగర్, బుల్లెట్ ఓదెలు, ముడతనపెల్లిమోహన్, సానికొమ్ము ఆదిరెడ్డి, పాడియా చంటి, అంకుస్, లియాకత్ అలీ, భూక్య అమర్ సింగ్, గజ్జి నగేష్, ఇరుపవిజయ, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలకు రేటింగ్స్







**కలెక్టర్ల నుంచి సెక్రటరీలు రిపోర్టులు కోరవద్దు**
**క్షేత్రస్థాయి సమాచారాన్ని ఆర్టీజీఎస్ నుంచి తీసుకోవాలి**
**మెరికల్లా ఉన్న యువ ఐఏఎస్‌ల సేవల్ని వాడుకుంటాం**
**టెక్నాలజీ వినియోగంపై మంత్రులు, అధికారులు కలెక్టర్లకు శిక్షణ**
**నవంబర్ నుంచి అందుబాటులోకి ఆర్టీజీ జిల్లా కేంద్రాలు**
**రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**క్వాంటం భవనాల డిజైన్లపై కలెక్టర్ల అభిప్రాయం కోరిన సీఎం**

**అమరావతి, చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 16 పల్లె వెలుగు** వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు ఇకపై రేటింగ్స్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సీఎం సమీక్షించారు. పాలనలో టెక్నాలజీ వినియోగంపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."కొన్ని ప్రభుత్వ శాఖల పనితీరు మరింతగా మెరుగు పడాల్సి అవసరం ఉంది. గతంతో పోల్చుకుంటే కొన్ని శాఖల పనితీరు మెరుగు అయినా... రెవెన్యూ లాంటి శాఖల పనితీరు మరింత బాగుపడాల్సి ఉంది. ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్త స్థాయిలో సేవలు అందించటం లేదు. ఈ పరిస్థితుల్లో అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర?యించాం. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తాం. సీనియర్ అధికారులు కూడా తమ పని విధానం మార్చుకోవాలి. ఇకపై తమ తమ శాఖలకు సంబంధించిన క్షేత్ర స్థాయి సమాచారం కోసం పదే పదే కలెక్టర్లను నివేదికలు అడిగే పరిస్థితి రాకూడదు. ఆర్టీజీఎస్ నుంచి అవసరమైన మేరకు నివేదికలు తీసుకోవాలి. దానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయించాలి. ఉన్నతాధికారులు కలెక్టర్లను రిపోర్టులు కోరుతూ ఉండడం వల్ల పనులు ముందుకు కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని... ఇకపై ఇలాంటి వాటికి చెక్ పెట్టాలి. ఆ కాలం ముగిసింది." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఫైళ్లన్నీ ఆన్ లైన్ చేయాల్సిందే** "రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందే. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తాం. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలి. ఆర్టీజీఎస్ ద్వారా అవేర్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోంది. నవంబరు నెలలోగా డేటా లేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుంది. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి ఏయే జిల్లాలు ఎక్కడెక్కడ తమ పనితీరు మెరుగుపరుచుకోవాలో కూడా రియల్ టైమ్ లో చెప్పేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలి. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు నవంబర్ నాటికి సిద్ధం అవుతాయి. టెక్నాలజీ వినియోగంపై అక్టోబరు నెలలో మంత్రులు, అధికారులు, కలెక్టర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తాం." అని సీఎం వెల్లడించారు.

**టెక్నాలజీ ఎకో సిస్టం తెస్తాం** "ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కానీ... ఇతర అత్యవసర సమయాల్లో ప్రజలను అలెర్ట్ చేసేలా అలెర్ట్ బ్రాడ్ కాస్ట్ సిస్టం ఏర్పాటు చేయాలి. దీన్ని వివిధ ప్రాంతాల్లో చేపట్టాలి. అలాగే సీసీ టీవీ ఫుటేజీలను అనాలసిస్ చేసే పరిస్థితి తీసుకురావావి. బ్యాండ్ విడ్త్ లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్ తో పనిచేసే సమయం వచ్చింది. చురుగ్గా ఉండే యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటాం. ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించాం. టెక్నాలజీ రంగంతోపాటు... ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా యువ ఐఏఎస్సులకు బాధ్యత అప్పజెప్పాం. ఇటీవల కాలంలో నేను చాలా మంది ఐఏఎస్సులతో మాట్లాడాను. కొందరు యువ ఐఏఎస్సుల్లో చాలా ఆలోచనలు ఉన్నాయి. చాలా వినూత్నంగా ఆలోచిస్తున్నారు. అలాంటి వాళ్లను పికప్ చేస్తున్నాం." అని చంద్రబాబు చెప్పారు.

**క్వాంటం భవనాల డిజైన్లు**

కలెక్టర్ల కానారేన్సులో క్వాంటం వ్యాలీ భవనాల డిజైన్లను ప్రదర్శించారు. ఆ భవనాలపై కలెక్టర్ల అభిప్రాయాలను సీఎం కోరారు. భవిష్యత్తులో 3 వేల క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటుకు వీలుగా కార్యాలయ స్థలం అందుబాటులోకి రానున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. 80 వేలమంది పని చేసేలా క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.





## ఘనంగా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

### సత్య కుమార్ మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 16 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు స్థానిక జిల్లా ఆసుపత్రి నందు ఆయన మిత్రులు ధారా సంతోష్, పోలేపల్లి రాజబాబు, డీకే సతీష్, వారి ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఆసుపత్రి నందు లిఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ వరుణ్ కుమార్ సారు పాల్గొన్నారు ఆయన సత్య కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉంది. అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన మిత్రులైన మేము ఆ దేవుడిని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు శివ, రామారావు, బన్నీ, సురేష్, పాల్గొన్నారు

## దొంగ నోట్ల మార్పిడి కేసులో 5 మంది ముద్దాయిలకు 7 సం. ల సాధారణ జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 5,000/- జరిమాన



**సిద్ధవటం పల్లె వెలుగు సెప్టెంబర్ 16 :** సిద్ధవటం పి.ఎస్ పరిధిలో 2010 సం. లో జరిగిన దొంగ నోట్ల మార్పిడి కేసులో 5 మంది ముద్దాయిలకు 7 సం. ల సాధారణ జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 5,000/- జరిమానా విధిస్తూ బద్వేల్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వై.జె.పద్మ శ్రీ కోర్ట్ తీర్పు ఇచ్చారు. కేసు వివరాలు సిద్ధవటం పి. ఎస్.సిఆర్. నెంబర్. 115/10 యూ/స్ 420, 489(బి) %డ% (సి) ఐపీసీ. శిక్ష పడ్డ ముద్దాయిల వివరాలు ఎ2, ఎ4, ఎ5,ఎ6, ఎ7. ఎ2.ఉమ్మడి మాధవ రెడ్డి, తండ్రి నాగిరెడ్డి, 25 సం .,ఎ4. హన్నపటి షారూద్దీన్ ఏ షరీఫ్, తండ్రి హుస్సేన్ బాష, 33 సం., ఎ5. తెలుగు వెంకటేశ్వర్లు ఏ వెంకట్, తండ్రి సుబ్బయ్య, 28 సం., ఎ6. షేక్ అల్తాఫ్ హుస్సేన్, తండ్రి.హుస్సేన్, 32 సం.,ఎ7. షేక్ హుస్సేన్ వలి ఏ బీదవల్లి, ఈ కేసులోని ఫిర్యాది దారుడు అయిన కమలాపురం జయ నరసింహులు, తండ్రిబీ ఛిన్న నరసింహులు, వయస్సు: 33 సం, గ్రామం, మాధవరం-1 గ్రామం, సిద్ధవటం మండలం అను అతను శ్రీ సాయి వైన్ షాప్ లో ఉండగా, ఒక వ్యక్తి వచ్చి తనకు కింగ్ ఫిషర్ బీర్ కావాలి అని అడిగి ఒక వెయ్యి రూపాయల నోటు ను యిచ్చినాడు. అంతట ఫిర్యాదికి సదరు నోటు మీద అనుమానం వచ్చి సదరు నోటును పరిశీలించగా , దాని పైన గల సిల్వర్ త్రెడ్ మీద ఆర్.బి.ఐ మరియు బారత్ అను హిందీ అక్షరాలు లేనందున, సదరు వ్యక్తిని ఇది దొంగ నోటు అని చెప్పగా, సదరు వ్యక్తి అక్కడ నుండి పారిపోయినాడు. అంతట ఫిర్యాది విచారించుకొనగా, సదరు వైన్ షాప్ చుట్టు పక్కల గల షాప్ ల యందు కూడా దొంగ నోట్లు మార్చినారు అని తెలిసినది. దీనిపై అప్పటి ఎస్సై అయిన బి. బొజ్జప్ప కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ అయిన పి. రవి బాబు విచారణ చేసి, మొత్తం 9 మంది ముద్దాయిలను అరెస్ట్ చేయగా, సదరు కేసు బద్వేల్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ జడ్జి వై.జె.పద్మ శ్రీ. నందు విచారణకు రాగా కడప డి.ఎస్పీ ఎ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రస్తుత ఎస్సై అయిన ఏం. మహమ్మద్ రఫీ సాక్షులను సకాలంలో కోర్టు నందు హాజరు పరచగా 16.9.2025 వ తేదీన బద్వేల్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు ఈ కేసులోని ఎ2, ఎ4, ఎ5, %ూ%6, ఎ7 ముద్దాయిలను నేరస్తులుగా నేర నిరూపణ గావించబడి నందున ఒక్కొక్కరికి సెక్షన్ 235(2) సిఆర్.పీసీ మేరకు 7 సంవత్సరముల సాధారణ జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి %=ం%.5,000/- రూపాయలు జరిమాన విధించినారు. ఎ3, ఎ8 ల పైన నేర నిరూపణ కానందున సదరు ఇద్దరి పైన సదరు కేసు కొట్టివేయడం అయినది. సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేసి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్.పి షెల్కె నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

## ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై తీసుకుంటున్న చర్యలపై సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు చీఫ్ బ్యూరో, సెప్టెంబర్, 16 పల్లె వెలుగు** ఏలూరు జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా రూపొందించే దిశగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు తెలిపారు. మంగళవారం ఏపి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సదస్సులో జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వెట్రిసెల్వి ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు రీసైక్లింగ్ కాకుండా ఉండేలా ప్లాస్టిక్ స్లట్టర్ యంత్రాలను నియోజకవర్గానికి ఒక యూనిట్ ను అందించాలని, అటువంటి యూనిట్లు ఏర్పాటుచేసే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అదేవిధంగా రోడ్లపై పడవేసే కొబ్బరి బొండాలు, కొబ్బరి వ్యర్థాలను ఉద్యానవన పంటలలో ఎరువులు, తదితరాలకు వినియోగానికి అవసరమైన తయారీ యూనిట్లు ఏర్పాటుకు ప్రోత్సహించాలని కోరారు. ఈ అంశంపై స్వచంద్ర మిషన్ అధికారులు స్పందిస్తూ కొబ్బరి వ్యర్థాల పునర్వినియోగం యూనిట్ల ఏర్పాటుపై తిరుపతి లో పారిశ్రామికవేత్తలు ముందు వచ్చారని, త్వరలో రాష్ట్రంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ పథకంలో ప్లాస్టిక్ స్లట్టర్ యంత్రాలను రాష్ట్రంలోని 210 మండల కేంద్రాలలో యూనిట్లు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల వద్ద రానున్న మూడు నెలలలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగ, ఉపాధ్యా య సమస్యలను పరి ష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చే శారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పుట్టపర్తిలోని కలెక్టరే ట్ ఎదుట నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు కోనంకి ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తిఅయినా ఇప్ప టివరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే పెం డిగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చే యాలన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి, పీఆర్సీ కమిషనను నియమించాలన్నారు. పీఆర్సీ అం దేంతవరకు 30 శాతం ఐఆర్ మంజూరు చే యాలని, ఈహెచఎస్ పరిమితి రూ.25 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలి కంగా పెండింగులో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే విడుదలచేయాలన్నారు. పాఠశాలల్లో నూతనంగా ప్రవేశ పెట్టిన అసెస్‌మెంట్ బుక్ విధానాన్ని పునఃసమీక్షించాల న్నారు. యాప్‌ల భారాన్ని తగ్గించాలని, ఉపాధ్యాయులను విద్యా బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ్లుఓ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.చంద్ర, రాష్ట్ర నాయకులు ముత్యాలప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్ర రెడ్డి, బలరాముడు, జిల్లా కార్యదర్శి ఆది బయన్న నాయకులు రాజశేఖర్, హరిప్రసాద్, వెంకట నాయుడు, వెంకటరమణ, ఈశ్వరయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులకు మోక్షం

జిల్లాలో రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. దీంతో జిల్లాలో పలు రోడ్లకు మోక్షం లభించనున్నది. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 412.36 కిలోమీటర్ల మేరకు 34 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపుతూ 868 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. కేంద్ర రహదారులు, మౌలిక సదుపాయల నిధి (సీఆర్ఐఎఫ్) కింద రాష్ట్రానికి మంజూరైన 868 కోట్ల నిధుల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి 150 కోట్లు కేటాయించారు.

**నెరవేరనున్న గన్నేరువరం వాసుల చిరకాల వాంఛ** మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మించాలనే గన్నేరువరం మండల వాసుల చిరకాల వాంఛ కేంద్రం విడుదల చేసిన నిధులతో తీరనున్నది. మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపించారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులను పలు మార్లు కలిశారు. వంతెన ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని, నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు, గుండ్లపల్లి పాతూరు రోడ్డు, బావుపేట-ఖాజీపూర్ రోడ్డు నిర్మాణం వల్ల గన్నేరువరంతో పాటు, కొత్తపల్లి, కరీంనగర్ మండలాల రవాణా కష్టాలు తీరనున్నాయి.

**మరో రెండు రోడ్లకు..** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యంతో పాటు, బీజేపి నాయకులు పలు మార్లు కేంద్ర మంత్రి దృష్టికి ఆర్నకొండ-మల్యాల రోడ్డు నిర్మించాలని ప్రస్తావించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఒప్పిం ఆర్నకొండ-మల్యాల రోడ్డుకు 50 కోట్ల రూపాయల నిధుల విడుదలకు కృషి చేశారు. చొప్పదండి నియోజక వర్గంలోని అర్నకొండ నుంచి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 35 కిలోమీటర్ల మేర రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ రోడ్డు విస్తరణతో చొప్పదండి నియోజక వర్గంలోని 15 గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరనున్నది. వేములవాడ నుంచి సిరికొండ వరకు రోడ్డు నిర్మాణానికి గాను 23 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు.

**కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకుంటా**
**- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్** గన్నేరువరం-కొత్తపల్లి వరకు మానేరుపై హైలెవల్ వంతెన నిర్మాణంతోపాటు, వేములవాడ-సిరికొండ, ఆర్నకొండ-మల్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆమోదం తెలిపిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ, ఆ శాఖ ఉన్నతాధికారులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. రాజకీయాలకు తావులేకుండా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని పార్టీల నేతలను కలుపుకుపోతున్నామన్నారు. అందులో భాగంగా కేశవ పట్నం నుంచి సైదాపూర్, కొడిమ్యాల నుంచి గోవిందారం మీదుగా తాండ్రియాల, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుంచి

ముస్తాబాద్ మండలం బండలింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను, చందుర్తి నుంచి మోత్కురావుపేట మధ్య బ్రిడ్జి, రామడుగు మండలంలోని కిష్టంపల్లి బ్రిడ్జి, శంకరపట్నం మండలంలోని అర్కండ్ల కెనాల్ వద్ద హైలెవల్ బ్రిడ్జిసహా అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపించినట్లు తెలిపారు.

దశలవారీగా ఆయా ప్రతిపాదనలకు సైతం ఆమోదముద్ర వేయించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## రాయలసీమ ప్రాజెక్టుల సాధన కొరకు పోరాడుతాం
## -రాయలసీమ ప్రాజెక్టుల సాధన సమితి:



**పాములపాడు సెప్టెంబర్ 16 (నంది పత్రిక):-** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన కొరకు సిపిఐ పార్టీ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు తెలిపారు. పాములపాడు మండలంలోని, భానకచెర్ల హెడ్ రెగ్యులేటర్ వద్ద రాయలసీమ సాగునీటి సాధన కమిటీ అధ్యక్షుడు బొజ్జ.దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఐ పార్టీ తరఫున సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి,రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందరరేగా రాయలసీమ సాగునీటి సాధన కమిటీ అధ్యక్షుడు బొజ్జ.దశతరామిరెడ్డి, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, తదితరులు మాట్లాడుతూ రాయలసీమ రైతుల కోసం ప్రాజెక్టులు సాధించేందుకు సిపిఐ పార్టీ మొదటి నుండి ముందుండి అనేక పోరాటాలు చేసిందని అందుకు నిదర్శనం కడపలో నాలుగు సార్లు పార్లమెంటు సభ్యుడుగా సిపిఐ తరఫున ఎన్నికైన ఎద్దుల ఈశ్వర్ రెడ్డి పోరాట ఫలితంగా గండికోట రిజర్వాయర్కు ఆయన పేరు ఏర్పాటు చేయడం జరిగిందని,వెలిగొండ ప్రాజెక్టు కొరకు ఎన్నో పోరాటాలు చేసిన సిపిఐ మాజీ ఎమ్మెల్యే పూల సుబ్బయ్య పేరును అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్.రాజశేఖర్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టుకు పూల సుబ్బయ్య పేరు పెట్టారనీ దేశంలోనే ప్రాజెక్టుల కొరకు పోరాటాలు చేసిన సిపిఐ నాయకుల పేర్లను రిజర్వాయర్లకు,ప్రాజెక్టులకు పెట్టడం ఆంధ్రప్రదేశ్ లోనే జరిగిందని అలాంటి చరిత్ర సిపిఐ పార్టీకే ఉందని ఆయన తెలిపారు. రాయలసీమ ప్రాజెక్టుల కొరకు రైతులకు సాగునీటి అందించేందుకు సిపిఐ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని రాయలసీమ సాగునీటి సాధన సమితికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన కమిటీ సభ్యులు గంగిరెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, ప్రతాప్, వెంకట్, చాంద్ బాషా, రాయలసీమ సాగునీటి సాధన సమితి సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# బిహార్‌ను మోదీ మ్యాజిక్ ఆకట్టుకునేనా

'బిహార్‌లో చొరబడిన ప్రతి ఒక్కరూ వెళ్లిపోవాల్సిందే..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం బిహార్‌లో పూరి?యా జిల్లాలో మాట్లాడుతూ అన్నారు. బిహార్‌లో గత జనవరి నుంచి మోదీ ఏడవ పర్యటన ఇది. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా మోదీ అక్కడి ప్రజలను దృష్టిలో ఉంచుకుని తన ఎన్నికల ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకుంటారు. బిహార్‌లో తన ప్రచారాన్ని ఏ దిశన మళ్లించబోతున్నారో ఇప్పటికే స్పష్టమైంది. బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పేరిట అనేక మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ఉధృతంగా చేపట్టిన ప్రక్రియను ప్రతిపక్షాలు మాత్రమే కాదు, సుప్రీంకోర్టు కూడా తప్పుపట్టింది. మొత్తం ఎస్ఐఆర్‌నే నిలిపివేస్తాం జాగ్రత్త అని సుప్రీంకోర్టు సోమవారం హెచ్చరించింది. ఎస్ఐఆర్‌ను వివాదరహితంగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైంది. ఓట్ల చోరీ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కమిషన్ వద్ద స్పష్టమైన సమాధానాలు లేవు. నిజానికి ఎన్నికల కమిషన్ బీజేపీ ప్రభుత్వానికి ప్రయోజనం కన్నా నష్టం ఎక్కువ చేస్తుందనడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిస్థితి నుంచి బీజేపీని కాపాడాల్సిన బాధ్యతను మోదీయే పూర్తిగా తన భుజస్కంధాలపై వేసుకున్నారు. అక్రమ వలసదారుల వల్ల బిహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం ప్రజలు తమ కూతుళ్లు, చెల్లెళ్ల భద్రత పట్ల ఆందోళనతో ఉన్నారని మోదీ ప్రకటించారు. అంటే అక్రమంగా వలసవచ్చిన వారు ఈ రాష్ట్రాల్లో చాలా అకృత్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన సారాంశం. పైగా ఇలాంటి వారిని కాపాడేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, యాత్రలు కూడా చేస్తున్నాయని మోదీ ఆరోపించారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రను ఉద్దేశంలో ఉంచుకునే ఆయన ఈ విమర్శలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఉత్తరాదిన అత్యంత కీలక ప్రభావం చూపే బిహార్‌లో మాత్రం బీజేపీ గత కొన్ని దశాబ్దాలుగా విశ్వయత్నాలు చేస్తున్నప్పటికీ స్వంతంగా అధికారంలోకి రాలేని స్థితి ఉన్నది. మండల్ రాజకీయాలు ప్రవేశించిన తర్వాత లాలూ ప్రసాద్ యాదవ్ ఆవిరావేంతో ఓబీసీలు, మైనారిటీలు సంఘటితమయ్యారు. 1995లో జార్జి ఫెర్నాండెజ్, నితీశ్‌కుమార్‌తో కలిసి లాలూతో వేరుపడ్డ తర్వాత కూడా 2005 వరకు లాలూ ఆధిపత్యాన్ని తగ్గించలేకపోయారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో, 2000లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫెర్నాండెజ్, నితీశ్‌కుమార్‌లు ఇద్దరూ బీజేపీతో చేతులు కలిపారు. అప్పటికి లాలూ పశుగ్రాసం కుంభకోణంలో చిక్కుకుని తన భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రి చేయాల్సి వచ్చింది. 2000లో నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రి అయినప్పటికీ మెజారిటీ నిరూపించుకోలేకపోవడంతో మళ్లీ రబ్రీదేవి ముఖ్యమంత్రి అయి 2005 వరకు అధికారంలో కొనసాగారు. ఆ తర్వాత ఎన్డీఏలో నితీశ్‌కుమార్ తిరుగులేని నాయకుడయ్యారు. 2010లో నితీశ్‌కుమార్ నాయకత్వంలోని జేడీ(యు) 115 సీట్లు సాధించగా, బీజేపీ 91 సీట్లు సాధించింది. కానీ బీజేపీలో క్రమక్రమంగా ఒక ప్రత్యామ్నాయ నాయకుడుగా నరేంద్రమోదీ అవతరిస్తున్న క్రమంలో నితీశ్‌కుమార్ మొదట్లో ఆయనను సరిగా అంచనా వేయలేకపోయారు. 2005, 2010లో మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూనే బీజేపీకి దేశమంతా స్టార్ క్యాంపెనియర్‌గా అవతరిస్తున్నప్పుడు నితీశ్ ఆయనను విస్మరించారు. 2010లో ఘన విజయం తర్వాత ఆయనలో జాతీయ స్థాయిలో ఆకాంక్షను రేకెత్తించింది. మోదీని వ్యతిరేకిస్తే లాలూ ముస్లిం ఓట్ బ్యాంకును కూడా ఆకట్టుకోగలననుకున్నాడు. తొలుత బిహార్‌లో మోదీని ప్రచారానికి పంపవద్దని బీజేపీ నాయకత్వాన్ని అడ్డుకున్న నితీశ్‌కుమార్... మోదీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించడంతో ఎన్డీఏ నుంచి తప్పుకున్నాడు. కానీ 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ప్రభంజనంలో బిహార్‌లో బీజేపీకి 22 సీట్లు రాగా 40 సీట్లకు పోటీ చేసిన జేడీ(యు) 2 సీట్లకు పరిమితమైంది. దీనితో 2015లో అతడు మళ్లీ లాలూతో చేతులు కలిపి ముఖ్యమంత్రి పదవికోసం రాజీపడాల్సి వచ్చింది.ఒకప్పుడు నితీశ్‌కుమార్ తనను తీవ్రంగా వ్యతిరేకించి, తనను రాష్ట్రంలో అడుగుపెట్టనీయకుండా చేసినప్పటికీ అతడినే చేరదీసి బిహార్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయగలగడం మోదీ ప్రత్యేకత. నిజానికి జేడీ(యు)%--%ఆర్‌జేడీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మోదీ ఢిల్లీ నుంచి కొన్ని వ్యూహాత్మక చర్యలు తీసుకున్నారు. మాఫియా డాన్, ఆర్‌జేడీ ఎంపీ షాహబుద్దీన్ 2016 సెప్టెంబర్‌లో వ్యూహాత్మకంగా విడుదల కావడం అందులో భాగం. అతడు బయటకు వచ్చీ రాగానే పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి నితీశ్‌కుమార్‌ను అసమర్థ ముఖ్యమంత్రిగా దూషించడం మొదలుపెట్టాడు. అదే సమయంలో లాలూ, తేజస్వి నివాసాలపై సీబీఐ దాడులు తీవ్రతరం కావడం మరో వ్యూహం. తన ప్రభుత్వ విశ్వసనీయత పడిపోతుండడం, ఆర్‌జేడీ నుంచి ఒత్తిళ్లను, అవమానాలను తట్టుకోలేకపోవడంతో నితీశ్ ఆర్‌జేడీతో తన స్నేహం పొసగదని గ్రహించి రాజీనామా చేశాడు. ఈ అదనుకోసమే ఎదురు చూసిన మోదీ, నితీశ్ రాజీనామా చేసిన మూడు గంటల్లోనే ఆయనకు మద్దతునిచ్చేందుకు బీజేపీ నాయకత్వాన్ని ఒప్పించారు. కేవలం 14 గంటల వ్యవధిలో బీజేపీ ఒక ముఖ్యమైన రాష్ట్రాన్ని చేజిక్కించుకోగలగడం మోదీ మాస్టర్ స్ట్రోక్ అని చెప్పక తప్పదు. అంతే కాదు, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ%--%జేడీ(యు) కూటమి 40 సీట్లలో 39 సీట్లు గెలుచుకోవడమే కాదు, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్‌కుమార్ కంటే ఎక్కువ సీట్లు సాధించినా బీజేపీ ఆయనకే ముఖ్యమంత్రి పట్టాన్ని కట్టబెట్టింది. ఈ నేపథ్యంలో మరో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బిహార్‌లో పరిస్థితి ఏ విధంగా ఉంటుంది? గత రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న నితీశ్ ఆరోగ్య పరిస్థితి అంత బాగా లేదు. ఆయన నాయకత్వ ప్రభావం క్షీణిస్తోంది. బిహార్‌లో బీజేపీకి సారథ్యం వహించదగిన సమర్థులైన స్థానిక నాయకత్వం లేదు. మరోవైపు ప్రతిపక్షాలు కలిసికట్టుగా కార్యాచరణకు పూనుకుంటున్నాయి. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర ఆ పార్టీ పుంజుకునేందుకు తోడ్పడే అవకాశాలను కల్పించింది. ఈ పరిస్థితుల్లో బిహార్‌లో బీజేపీని ఆదుకోగలిగిన నాయకుడు మోదీ తప్ప మరెవరూ కనిపించడం లేదు. కానీ మోదీ ఒక్కరే బిహార్‌లో బీజేపీకి అత్యధిక సీట్లు సాధించి పెట్టగలరా అన్నది ఇప్పుడు రాజకీయ పరిశీలకుల ముందున్న ప్రశ్న. బీజేపీకి బలమైన సంస్థాగత సామర్థ్యం, క్రమశిక్షణ గల కేడర్, సైద్ధాంతిక స్పష్టత ఉన్నప్పటికీ నితీశ్‌తో చేతులు కలపకుండా స్వంతంగా అధికారంలోకి రాగలమనే ధైర్యం ఆ పార్టీకి లేదు. అంతేగాక, బిహార్ ఇంకా ఓబీసీ ఆధిపత్య రాష్ట్రం. బీజేపీ ఆ రాష్ట్రంలో ఇంకా అగ్రవరా?ల పార్టీ అన్న ముద్ర పోగొట్టుకోలేదు. నితీశ్ వంటి నేతను స్వంతంగా సృష్టించుకోలేదు. ఆ రాష్ట్రంలో పట్టణ జనాభా ఇప్పటికీ 15 శాతం దాటలేదు. మరి బీజేపీ ఆ రాష్ట్రంలో పూర్తిగా ఎలా చొచ్చుకుపోగలదు? మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ సగటున ప్రతి ఏడాదీ బిహార్‌కు పెద్ద ఎత్తున ప్యాకేజీ ప్రకటిస్తూనే ఉన్నది. 2015లో రూ.1.25 లక్షల కోట్ల నుంచి, తాజాగా ప్రకటించిన రూ. 40 వేల కోట్ల వరకు లెక్క తీస్తే బిహార్‌కు రూ.2 లక్షల కోట్లకు పైగా కేంద్రం విడుదల చేసే ఉండాలి. ఇంత మొత్తం విడుదల జరిగితే బిహార్ రూపురేఖలు మారి ఉండాలి. కానీ బిహార్ ఇప్పటికీ వెనుకబడిన రాష్ట్రమే. అత్యధికశాతం మంది నిరక్షరాస్యులు. నిరుద్యోగులు. నీతీ ఆయోగ్ నివేదిక ప్రకారమే సహస్రాబ్ది లక్ష్యాల విషయంలో బిహార్ అట్టడుగు స్థానంలో ఉన్నది. దేశంలో వివిధ రాష్ట్రాలకు నైపుణ్యం లేని శ్రమజీవులను పంపించడంలో బిహార్ అగ్రస్థానంలో ఉన్నది. బిహార్ కార్మికులు లేని నగరం అంటూ కనపడదు. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి గురించి, తాము విడుదల చేసిన లక్షల కోట్ల గురించి చెప్పి ఓట్లు అడగడం సరైంది కాదని మోదీకి తెలియనిది కాదు. అందుకే అక్రమ వలసదారుల సమస్యను తీవ్ర స్థాయిలో లేవనెత్తడం ప్రారంభించారు. అయితే బిహార్‌లో నిజంగా అక్రమ వలసదారుల సమస్య ఉన్నదా? ఉంటే ఎంతవరకు అది ఎన్నికలను ప్రభావితం చేస్తుంది? కుల సమీకరణలు ఎక్కువగా ఉన్న బిహార్‌లో మత సమీకరణలు ఎంతవరకు పనిచేస్తాయి? చెప్పడం కష్టం.

నిజానికి బిహార్ నుంచే అనేక మంది పెద్ద ఎత్తున పొట్ట చేతపట్టుకుని దేశంలో నలుమూలలకు పనికోసం వలస వెళుతుంటే, బంగ్లాదేశీయులు బిహార్‌లో దేని కోసం వలస వస్తారు? వారు ఎంత శాతం మంది ఉంటారు? ఎన్నికల రాజకీయాల్లో వారి ప్రభావం ఎంత మేరకు ఉంటుంది? ఒకవేళ వచ్చినా గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, బిహార్‌లో 20 సంవత్సరాల్లో 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఈ అక్రమ వలసల్ని ఎందుకు అరికట్టలేకపోయింది? ఎన్నికల కమిషన్ పనితీరుపై సుప్రీంకోర్టు కూడా అనేక ప్రశ్నలు వేసింది. ఎన్నికల కమిషన్ బీజేపీ తరఫున పనిచేస్తోందని ప్రతిపక్షాలు కూడా తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్‌లో ఇండియా కూటమికి, ఎన్డీఏకు మధ్య జరిగే పోటీ దేశ రాజకీయాల్లో తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రస్తుతం దేశం దృష్టి అంతా బీజేపీపై ఉన్నది. మోదీ నాయకత్వానికి ఈ ఎన్నికలు ఒక అగ్నిపరీక్ష.

# పొంగులేటి.. లక్కీ లాటరీలో మంత్రి!

### పాలేరులో ఆయనెలా గెలుస్తారో చూద్దాం?

### జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎసదే గెలుపు: కేటీఆర్



తంతే.. గారెలబుట్టలో పడినట్టు లక్కీలాటరీలో మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మళ్లీ పాలేరులో ఎలా గెలుస్తారో చూద్దామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మంగళవారం తెలంగాణభవన్‌లో భద్రాచలం నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల తో భేటీ అయిన ఆయన.. ఏడాది క్రితం పొంగులేటి ఇంటిపై జరిగిన ఈడీ దాడుల్లో దొరికిన డబ్బు గురించి కేంద్రంగానీ, ఆయనగానీ ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించా రు. "పొంగులేటి బీజేపీతో కుమ్మక్కయ్యారా? బీజేపీతో కుమ్మక్కైన రేవంత్‌రెడ్డితో పొంగులేటి కలిసిపోయారా?"అని నిలదీశారు. బతికినంత కాలం ధైర్యంగా బతకాలని.. ఇంత నీచమైన కుమ్మక్కు రాజకీయాలు పనికిరావని అన్నారు. ఎవరెన్ని తమాషాలు చేసినా ఉప ఎన్నికలు తప్పవని..కాంగ్రెసకు ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజన్‌గా మార్చిన బీఆర్ఎస్ పాలనకు భిన్నంగా.. కాంగ్రెస్ సర్కార్ విధానాలు రాజధాని నగర ప్రతిష్టను దెబ్బ తీస్తున్నాయని.. ప్రజలు ఇది గమనిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్.. ముఖ్యంగా రేవంత్‌రెడ్డి సృష్టించిన భయం కారణం గా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందన్నా రు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై నిర్వహించిన బీఆర్ఎసపార్టీ సన్నాహక సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి, బీఆర్ఎస్ విజయయాత్రను జూబ్లీహిల్స్ నుంచి తిరిగి ప్రారంభించాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు బీఆర్ ఎస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు.

**ఇంత అసమర్థ పాలన ఎక్కడైనా ఉందా?** "సర్కార్ ఘోర తప్పిదంవల్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఆరుగురు మరణిస్తే.. వారి మృతదేహాలను బయటకు తీయలేక చేతులెత్తేశావ్. చివరికి హైదరాబాద్‌లో నాలా లో కొట్టుకుపోయిన ముగ్గురి పార్థివదేహాలను మూడురోజులైనా గుర్తించలేవా?" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ఇంత చేతకానితనం, అసమర్థపాలన ఎక్కడైనా ఉందా?అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక.. భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు అంటే బీజేపీకి గౌరవంలేదని.. అందుకే వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను స్వాగతించిన బీఆర్ఎసను ఆ పార్టీ నేత లు విమర్శిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బీజేపీది నకిలీజాతీయవాదమని, తమది మా త్రం ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయవాదమని మంగళవారం ఎక్స్‌వేదికగా వెల్లడించారు. కాగా.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీల ఓట్లను సీఎం రేవంత్ రెడ్డి బీజేపీకి అమ్ముకున్నారని.. ఈ విషయాన్ని కాంగ్రెసకు చెందిన ముగ్గురు ఎంపీలు తనకు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఓట్ చోరీ గురించి మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ.. తెలంగాణ సీఎం ఓట్ చోరీ గురించి ముందు తెలుసుకోవాలన్నారు.

# వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తునకు సిద్ధం!

మాజీ మంత్రి, జగన్ బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీబీఐ స్పష్టం చేసింది. ఈ విషయంలో కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటామని తెలిపింది. ఈ కేసులో తమ దర్యాప్తు ముగిసిందని సీబీఐ పేర్కొనగా... హత్యతో ముడిపడిన ఆర్థిక, ఇతర కీలక అంశాలపై మరింత దర్యాప్తు అవసరమని వివేకా కుమార్తె సునీత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే... ఈ కేసులో నిందితులు వైఎస్ అవినాశ్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి సహా పలువురికిచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సునీతారెడ్డి, సీబీఐ దాఖలు చేసిన అన్ని పిటిషన్లపైనా మంగళవారం జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ సతీశ్‌చంద్రశర్మతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు.

**తదుపరి దర్యాప్తు అవసరం: లూథ్రా** వివేకా హత్య కేసులో అసలు దోషులెవరో తేలాలంటే తదుపరి దర్యాప్తు అవసరమని లూథ్రా విజ్ఞప్తి చేశారు. అత్యంత దారుణ హత్యను గుండెపోటుగా చిత్రీకరించారని, నెత్తుటి మరకలు చెరిపేశారని, సాక్ష్యాలను ధ్వంసం చేశారని, అసలు కుట్రకోణాన్ని సీబీఐ విస్మరించిందని తెలిపారు. ట్రయల్ కోర్టు తమ పిటిషన్‌ను సరిగా విచారించలేదని, అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ కలుగజేసుకుని.. గతంలో న్యాయస్థానం ఆదేశాలతోనే దర్యాప్తును ముగించామని తెలిపారు. మరింత దర్యాప్తు అవసరమని న్యాయస్థానం ఆదేశిస్తే.. తాము సిద్ధమేనని తెలిపారు. దీనికి నిందితుల తరపు సీనియర్ న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. ఇప్పటికే 13లక్షల పేజీల చార్జిషీట్లు ఉన్నాయని, ఇప్పుడు మళ్లీ దర్యాప్తు అంటే విచారణను మరింత జాప్యం చేయడమేనని అన్నారు. ఇరుపక్షాల వాదనల అనంతరం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఈ కేసులోకి మనం ఇంకెన్నిసార్లు వెళ్లగలం? ఇప్పటికే ఎన్నో చార్జిషీట్లు, ఎన్నో పిటిషన్లు.. ప్రతి చార్జిషీటును, ప్రతి పిటిషన్‌నూ పరిశీలించడం సాధ్యమేనా? ఇదే కొనసాగితే విచారణ పూర్తికావడానికి దశాబ్దకాలం పట్టేలా ఉంది' అని జస్టిస్ సుందరేశ్ అసహనం వ్యక్తం చేశారు. అయితే సీబీఐ తదుపరి దర్యాప్తు అవసరమా లేదా అనే అంశంపై ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సునీతకు సూచించింది. రెండువారాల్లో పిటిషన్ దాఖలు చేయాలని, 8వారాల్లో సీబీఐ కోర్టు నిర?యం తీసుకోవాలని ఆదేశించింది. ఇతర పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్న అంశంతో ప్రభావితం కాకుండా.. యోగ్యత ఆధారంగానే పిటిషన్‌పై నిర?యం తీసుకోవాలని స్పష్టంచేసింది.

# వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నీ

ఏ క్రీడలలోనైనా గెలుపోటము లను సమానంగా తీసుకోవాలని డీఎస్పీ హేమంతకుమార్, బీజేపీ నియెజ కవర్గ ఇనచార్జ్ హరీశబాబు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో మంగళవారం అటల్ బిహారీ వాజ్ పేయిస్మారక క్రికెట్ టోర్నీ సీజన-2 పైనల్ మ్యాచ ఉత్కంఠభరితంగా సాగింది. డ్రాగన లెవెన్స జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచలో డ్రాగన లెవెన్స, హిందూపురం హంటర్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన డ్రాగన లెవెన్స జట్టు 158 పరుగులు చేసింది. తరువాత బరిలోకి దిగిన హిందూపురం హంటర్స్ జట్టు 108 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో 50 పరుగుల తేడాతో డ్రాగన లెవెన్స జట్టు విజేతగా నిలిచింది. విన్నర్ జట్టుకు రూ. లక్ష చెక్కు, ట్రోఫీని, రన్నర్ జట్టుకు రూ. 50వేల చెక్కును డీఎస్పీ హేమంత కుమార్, హరీశబాబు అందజేశారు. అదేవిధంగా ఈ మ్యాచలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మార్కెట్‌యార్డ్ చైర్మన అంబటిఅరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com